మహిళల ఐపిఎల్ వేలం రేసులో 409మంది

13న ముంబయి వేదికగా వేలం..

4న డబ్ల్యుపిఎల్ ప్రారంభం

క్రీడాజ్యోతి..

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 187 | విజయవాడ, బుధవారం 8 ఫిబ్రవరి 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Wednesday 8 February 2023 | Rs

మే 7 నుంచి టి.ఎంసెట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ఇంజినీరింగ్‌తోపాటు వివిధ వృత్తివిద్యా కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే వివిధ ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం విడుదల చేశారు. వివిధ ప్రవేశ పరీక్షలకు సంబంధించి మంత్రి కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎంసెట్ రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో మే ఏడు నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులకు అదేనెల ఏడు నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తామని, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం విద్యార్థులకు మే 12 నుంచి 14వ తేదీ వరకు పరీక్షలుంటాయని పేర్కొన్నారు. అదేనెల 18న ఎడ్‌సెట్, 20న ఈసెట్ రాతపరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. మే 25న లాసెట్, 26,27 తేదీల్లో ఐసెట్, 29 నుంచి 31 వరకు పిజిఇసెట్ పరీక్షలుంటాయని వివరించారు.

ఎస్ఐపిబి బోర్డు సమావేశంలో సిఎం జగన్, మంత్రులు, ఉన్నతాధికారులు

రూ. 1.34 లక్షల కోట్లు

- రాష్ట్రంలో భారీ పరిశ్రమలకు ఎస్ఐపిబి గ్రీన్‌సిగ్నల్
- పెట్టుబడిదారులకు చేదోడుగా ఉండండి
- అధికారులకు సిఎం సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రానున్న కొన్ని సంవత్సరాల్లో రాష్ట్రంలో 1,34,185 కోట్ల రూపాయల పెట్టుబడులతో వివిధ భారీ పరిశ్రమల ఏర్పాటుకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపిబి) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిశ్రమల ఏర్పాటుతో రానున్న సంవత్సరాల్లో వేలాది ఉద్యోగాలు రాష్ట్ర యువతకు లభించనున్నాయని సిఎం కార్యాలయం తెలిపింది. ఒక్క ఎన్‌టిపిసి ద్వారానే 1.10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో పాటు దాదాపు 60 వేల మందికి ఉద్యోగవకాశాలు లభించనున్నాయి. అనకాపల్లి జిల్లా పూడిమడక వద్ద ఎన్‌టిపిసి న్యూ ఎనర్జీ పార్కు.ను ఏర్పాటు చేయనుంది. దీనికోసం మొదటివిడతలో రూ.55వేలకోట్లు, రెండో విడతలో రూ.55వేలకోట్ల పెట్టుబడిని పెట్టనుంది. తొలివిడతో 30వేలమందికి, ఫేజ్2లో 31వేలమందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు. ఈపార్కులో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మిథనాల్, హైడ్రోజన్ సంబంధిత ఉత్పత్తులు చేయనున్నారు మొదటి విడతను 2027నాటికి రెండో విడత 2033నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేవారికి చేదోడుగా నిలవాలని, అనుకున్న సమయంలోగా నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రానున్న ప్రతి పరిశ్రమలో కూడా ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారం 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని మరోసారి స్పష్టం చేశారు. . భోగాపురంలో 90 ఎకరాల స్థలంలో ఐటి పార్కు ఏర్పాటు అత్యంత ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు కావాలని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మోడళ్లను పరిశీలించి ఆ మేరకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సిఎం పేర్కొన్నారు. తమ ప్రభుత్వం విద్యుత్తు ప్రాజెక్టుల విధానంలో మార్పులు తీసుకు వచ్చిందని, పవర్ ప్రాజెక్టుల ద్వారా తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికే ఆదాయం వచ్చే పరిస్థితులు తీసుకు వచ్చినట్లు చెప్పారు. సుకుంటున్న భూమికి ఎకరాకు ఏడాదికి రూ.31వేలు లీజు కింద చెల్లింపులు జరుగుతున్నాయని, ప్రతి మెగావాట్‌కు లక్ష చొప్పున రాష్ట్రానికి కంపెనీలు చెల్లిస్తున్నాయని చెప్పారు.

ఎస్ఐపిబి ఆమోదం వీటికే..

కృష్ణా జిల్లా మల్లవల్లి పార్కులో ఇథనాల్ ఇంధన తయారీకి అవిశా ఫుడ్స్ , ఫ్యూయెల్స్ కంపెనీ రూ.498.84కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. దీనిద్వారా ,300మందికి ఉపాధి కలుగుతుందని అంచనా. కడియం వద్ద రూ.3,400 కోట్లు పెట్టుబడులతోఆంధ్రా పేపర్ మిగతా 2లో

మౌనం వీడాల్సిందే...!

• అదానిపై పార్లమెంటులో ప్రతిపక్షాల పట్టు • రాజ్యసభలో వాకౌట్

• లోక్‌సభలోనూ ఆగ్రహజ్వాలలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అదాని వ్యవహారంపై మోడీ సర్కారు మౌనం వీడాల్సిందేనని డిమాండ్ చేస్తూ పార్లమెంటు ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు మంగళవారం నాడు కూడా ఆందోళనకు దిగాయి, దేశంలోని అన్ని రంగాలనూ కబలించి, అక్రమాలతో అపర కుబేరుడైన అదాని వెనుక ఎవరున్నారో తేల్చాల్సిందేనని, మోడీ ప్రభుత్వం జవాబు చెప్పాల్సిందేనని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం కూడా ఇదే అంశంపై ఉభయ సభలు స్థంబించిన విషయం తెలిసిందే. మంగళవారం నాడు కూడా రాజ్యసభలో ఇదే అంశాన్ని లేవనెత్తారు. అయితే ప్రభుత్వం ముఖం చాటేసింది. చర్చకు అవకాశం ఇవ్వకుండా అడ్డంకులు సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాజ్యసభ నుంచి ప్రతిపక్షాల సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు ప్రభుత్వం చర్చకు ససేమిరా అంటున్న నేపథ్యంలో పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనాలా, మొత్తంగా బహిష్కరించాలా అనే అంశంపై ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో 16 ప్రతిపక్షాలు భేటీ అయ్యాయి. ఆప్, బిఆర్ఎస్ మినహా మిగిలిన పార్టీలు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో పాల్గొనాలని, ఆ సందర్భంగానే అదాని అంశాన్ని లేవనెత్తాలని నిర్ణయించాయి. ఈ సమావేశంలో కాంగ్రెస్, డిఎంకె, సమాజ్ వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, జనతాదళ్ (యునైటెడ్), ఆప్, బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, శివసేన, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, నేషనల్ కాన్ఫరెన్స్, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, కేరళ కాంగ్రెస్, విడుతలై చిరుతైగల్ కట్చి తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.

అదాని-మోడీ ఉన్న ఫోటోలను లోక్‌సభలో చూపుతున్న రాహుల్

మోడీ-అదాని బంధమేమిటి?: నిలదీసిన రాహుల్

అదాని కోసం అన్ని నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంగళవారం జరిగిన చర్చలో లోక్‌సభలో ఆయన మాట్లాడుడూ ప్రధాని మోడీతో ఉన సన్నిహిత సంబంధాల వల్లే అదాని అనతికాలంలోనే ప్రపంచకుబేరుడిగా ఎదిగాడని అన్నారు. అదాని తో మెడీ సర్కార్‌కు ఉన్న సంబంధాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ ప్రసంగం సాగుతున్నంతసేపూ బిజెపి సభ్యులు ఆయనకు అడ్డుపడే ప్రయత్నం చేశారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుతో పాటు పలువురు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. అదాని-మోడీ ఉన్న ఫోటోలను రాహుల్ ప్రదర్శించడంతో స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి మాత్రమే పరిమితం కావాలని ఆయన సూచించారు. అయితే, తన ప్రసంగాన్ని కొనసాగించిన రాహుల్‌గాంధీ తాను చేపట్టిన జోడో యాత్రలో తమిళనాడు, కేరళ నుంచి హిమాచల్ ప్రదేశ్ వరకు తనకు ఒకే ఒక పేరు వినిపించిందని, అది అదానీ అని చెప్పారు. 'అదాని ఏ వ్యాపారంలోకి అయినా ప్రవేశిస్తారు. అడ్డు అనేదే లేదు. అన్నింటా విజయాలే. విఫలమే లేదు' అని ప్రజలు తనతో చెప్పారన్నారు. 'ఇంతటి విజయాలు సాధిస్తున్న అదానీ వెనుకున్న బలమేంటి? ఆ మాయాజాలమేమిటి? ఏమిటి ఆ అనుబంధం?' అని ఆయన ప్రశ్నించారు. మోడీ, అదానీ ఒకే విమానంలో ప్రయాణిస్తున్న ఫోటోను ఆయన చూపించారు. రక్షణ రంగంలో అదానికి అనుభవం లేకపోయినా నాలుగు డిఫెన్స్ మిగతా 2లో

'సతీ సహగమనం' గొప్ప ఆచారం : బిజెపి ఎంపి

లోక్‌సభలో సతీ సహగమన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగింది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై లోక్‌సభలో చర్చను చేపట్టారు. బిజెపి ఎంపి చంద్రప్రకాశ్ జోషి రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీ సహగమనం గొప్ప ఆచారంగా జోషి కీర్తించారు. దీంతో సభలో ఒక్కసారిగా దుమారం చెలరేగింది. ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ప్రతిపక్షాల సభ్యులు డిమాండ్ చేశారు. డిఎంకె ఎంపి ఎ రాజా, సిపి జోషి కుర్చీ వైపు ఆగ్రహంగా వెళ్లారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. జోషిని, బిజెపి ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్రతిపక్ష సభ్యులు పెద్ద పెట్టున నినదించారు. దీంతో సభను స్పీకర్ ఓం బిర్లా వాయిదా వేశారు.

సోలార్‌కిచ్చే భూములకు

చట్టబద్ధమైన రక్షణ కల్పించాలి

- రైతులకు నెలకు రూ.30 వేలు లీజు ఇవ్వాలి
- 'అనంత'లో అదాని సోలార్ ఎనర్జీ వరమా? శాపమా? సదస్సులో వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

పవన, సౌర విద్యుదుత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు రైతుల నుంచి లీజు పేరుతో తీసుకుంటున్న భూములకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని, లీజు ఏడాదికి కాకుండా నెలనెలా ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్న అదాని సోలార్ ఎనర్జీ వరమా? శాపమా? అనే అంశంపై అనంతపురంలోని ఎన్‌జిఒ హోంలో సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యుదుత్పత్తి కేంద్రాల కోసమని

సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సేకరిస్తున్న భూములను గతంలోలాగా కాకుండా లీజు పద్ధతిలో పెద్దపెద్ద కంపెనీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఏడాదికి రూ.30 వేలు మాత్రమే రైతులకు లీజు ఇస్తున్నారని, ఇది కేవలం ఒప్పందం ద్వారానే జరుగుతోందని తెలిపారు. ఏదైనా సమస్య వచ్చి కంపెనీ లీజు చెల్లించకపోతే రైతు అడగడానికి వీల్లేకుండా ఉన్నందున చట్టబద్ధమైన రక్షణను ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ఒక్క మెగావాట్ విద్యుత్తు ప్లాంట్ ఏర్పాటుకు ఐదు ఎకరాల విస్తీర్ణం అవసరమవుతుందన్నారు. దీనిద్వారా 20 వేల నుంచి 25 వేల యూనిట్లు ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. తద్వారా కంపెనీకి నెలకు ఆరేడు లక్షల రూపాయల ఆదాయం ఉంటుందని ఆడిటర్లు లెక్కలు చెబుతున్నారన్నారు. ఈ లెక్కన ఏడాదికి రూ.1.50 కోట్లు వరకూ కంపెనీకి ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ఈ దృష్ట్యా రైతుకు ఎకరానికి నెలకు రూ.30 వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేయాల్సిన అవసరముందని తెలిపారు. యూనిట్‌కు రూ.1.99 అయితే సరిపోతుందని 'సెకీ' సంస్థ మిగతా 2లో

రాష్ట్రం అప్పులు ఏటా 45వేల కోట్లు

- రాజ్యసభలో కేంద్ర మంత్రి వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ అప్పులు రెండింతలు అయ్యాయి. ఈ మేరకు మంగళవారం రాజ్యసభలో టిడిపి ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2019తో పోలిస్తే ఎపి అప్పులు దాదాపు రెండింతలు పెరిగాయని తెలిపారు. '2019లో ఎపి అప్పులు రూ.2,64,451 కోట్లు ఉండగా.. 2020లో రూ.3,07,671 కోట్లు, 2021లో రూ.3,53,021 కోట్లు, 2022 సవరించిన అంచనాల తరువాత రూ.3,93,718 కోట్లు, 2023 బడ్జెట్ అంచనాల ప్రకారం ప్రస్తుత ఎపి అప్పు రూ.4,42,442 కోట్లుగా ఉంది. ఏటా సుమారు రూ.45 వేల కోట్లు అప్పులు చేస్తోంది' అని పంకజ్ చౌదరి వెల్లడించారు. బడ్జెటేతర అప్పులు అదనం. రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో వెల్లడించిన బడ్జెట్ అప్పులకు తోడు, కార్పొరేషన్లు సహా ఇతర మార్గాల్లో ఎపి చేస్తున్న అప్పులు దీనికి అదనమని కేంద్ర మంత్రి వెల్లడించారు.

సాకులు చెప్పొద్దు

ప్రత్యేకహోదాపై రాజ్యసభలో విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రత్యేక హోదా విషయంలో సాకులు చెప్పొద్దని వైసిపి పార్లమెంటరీ నేత పి. విజయసాయి రెడ్డి అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంగళవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ హోదా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం సాకులతో కాల హరణ చేస్తోందని, ఇప్పటికైనా ఆ ధోరణి మార్చుకోవాలని అన్నారు. ప్రత్యేక హోదా హామీని నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి ఉమ్మడిగా విఫలమయ్యాయని అన్నారు. విభజన సమయంలో రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్‌కు అయిదేళ్ళపాటు ప్రత్యేక హెూదా కల్పిస్తామని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ హామీ ఇస్తే ప్రతిపక్షంలో ఉన్న వెంకయ్య నాయుడు అయిదేళ్ళు కాదు పదేళ్ళు ఇవ్వాలని పట్టుబట్టిన విషయాన్ని ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి గుర్తు చేశారు. కానీ అది ఈనాటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు.

పార్లమెంటులో ప్రధాని అంతటి వ్యక్తి ఇచ్చిన హామీని సైతం అమలు చేయకుండా తుంగలో తొక్కడానికి బిజెపి ప్రభుత్వం వెనకాడటం లేదని విమర్శించారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, సవాళ్ళకు మూల కారణం కాంగ్రెస్, బిజెపిలే అన్నారు. హామీ అమలు అయ్యేలా చూడాల్సిన హామీల కమిటీ సైతం చేతులు ముడుచుకుని చోద్యం చూస్తోందని తప్పుబట్టారు.

విజయసాయి లేవనెత్తిన మరికొన్ని అంశాలు

విశాఖపట్నంలో 76 కిలో మీటర్ల మేర మెట్రో రైల్ నిర్మాణం కోసం డిపిఆర్ చేయించి పంపించినా మోడీ సర్కార్ ఆమోదం తెలపలేదని విమర్శించారు.

- దేశ జనాభాలో 50 శాతం పైబడే ఉన్నప్పటికీ 27 శాతం రిజర్వేషన్లకే బిసిలు పరిమితం అయ్యారని, బిసిలకు వారి జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు కల్పించాలన్నారు.
- రాష్ట్రపతి ప్రసంగంలో సుమారు 20 సార్లు మహిళల గురించి చేసిన ప్రస్తావించినప్పటికీ, మహిళల భద్రత గురించి ప్రస్తావన లేదన్నారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు.
- దేశంలో నిరుద్యోగం నానాటికీ పెరిగిపోతోందని విజయసాయి ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో ఏటా కోటి మంది పని చేసే వయస్సుకు చేరుకుంటున్నారు. కానీ 42 శాతం మందికి మాత్రమే ఉపాధి లభిస్తోందన్నారు.

15 మందితో దుర్గగుడి పాలకమండలి

- ఛైర్మన్‌గా కె రాంబాబు
- అన్నవరం, ద్వారకా తిరుమలకూ కొత్త కమిటీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడలోని దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానానికి (కనకదుర్గ దేవస్థానం) 15 మంది సభ్యులతో పాలకమండలిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. బోర్డు సభ్యులు ఈ పదవిలో రెండేళ్లపాటు కొనసాగనున్నారు. సభ్యులుగా కర్నాటి రాంబాబు, కేసరి నాగమణి, కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, బచ్చు మాధవికృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, నిడమానూరి కళ్యాణి, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు, కొలుకులూరి రామసీత, మారం వెంకటేశ్వరరావు, అల్లూరి కృష్ణ వేణి, తొట్టాది వేదకుమారిని ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఆలయ ప్రధాన

అర్చకుడును నియమించింది. కర్నాటి రాంబాబును ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు.

అన్నవరం దేవస్థానానికి..

అన్నవరం వీర వెంకట సత్యనారాయణస్వామి దేవస్థానానికి 14 మంది సభ్యులతో ప్రభుత్వం నూతన కమిటీని ప్రకటించింది. ఆలయ ఛైర్మన్‌గా ఎల్‌వి రోహిత్ (ఎఫ్‌ఎఫ్‌ఎం)ను నియమించారు. ద్వారకా తిరుమల ఆలయానికి కూడా 15 మంది సభ్యులతో నూతన పాలకమండలి కమిటీని ప్రభుత్వం నియమించింది. ఆలయ ఛైర్మన్‌గా ఎస్‌వి సుధాకర్‌రావు (ఎఫ్‌ఎఫ్‌ఎం)ను నియమించింది.

శిథిలాల కింద శవాల గుట్టలు

- భూకంప మృతులు ఐదు వేలకు పైనే!
- టర్కీలో మూడు మాసాల పాటు ఎమర్జన్సీ

అంకారా, డమాస్కస్ : టర్కీ, సిరియాల్లో పెను విలయం సృష్టించిన భూకంపంలో మరణించిన వారి సంఖ్య రాన్రానూ పెరుగుతునే వస్తోంది. శిథిలాల కింద చిక్కుకుపోయిన నరకయాతనతో తనువు చాలించినవారు వేలల్లో బయటపడుతున్నారు. ఎక్కడ చూసినా శ్మశాన వాతావరణం కనిపిస్తోంది. అధికారిక గణాంకాల ప్రకారం ఐదు వేల మంది చనిపోయారు. టర్కీలో 3549 మంది, సిరియాలో 1602 మంది చనిపోయినట్లు సంబంధిత అధికారులు మంగళవారం నాడు ధ్రువీకరించారు. శిథిలాల కింద చిక్కుకుపోయి వేలాది మంది గాయపడ్డారు. శిథిలాల దిబ్బల నుండి మరిన్ని మృత దేహాలను వెలికితీస్తుండడంతో ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశముంది. అయితే 20 వేల మందికి పైగానే మరణించి వుండవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) అంచనా వేసింది. ఇప్పటివరకు దాదాపు 200 వరకు ప్రకంపనలు నమోదైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా, సోమవారం నాటి భూకంపంలో తీవ్రంగా దెబ్బతిన్న పది ప్రావిన్స్‌ల వ్యాప్తంగా మూడు మాసాల పాటు అత్యవసర పరిస్థితి విధిస్తు న్నట్లు టర్కీ అధ్యక్షులు ఎర్డొగన్ మంగళవారం ప్రకటించారు. దీనివల్ల సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడానికి వీలవుతుందని తెలిపారు. మే 14న అధ్యక్ష ఎన్నికలు జరగడానికి కాస్త ముందు వరకు ఈ అత్యవసర

సిరియాలోని జిందరిస్‌లో శిథిలాల కింద చిక్కుకుపోయిన చిన్నారిని మంగళవారం నాడు రక్షిస్తున్న సహాయక సిబ్బంది

పరిస్థితి వరకు అమల్లో వుంటుంది.

సహాయ, గాలింపు చర్యలు ఉధృతంగా చేపట్టినప్పటికీ మంచు, జీరో కన్నా తక్కువకు ఉష్ణోగ్రతలు పడిపోవడం, పైగా భారీ వర్షంతో కూడిన శీతల వాతావరణం కారణంగా అవాంతరాలు ఏర్పడుతున్నాయి. వీటికి తోడు పదే పదే వస్తున్న ప్రకంపనలు కూడా సహాయక చర్యలను దెబ్బతీస్తున్నాయి. అయినప్పటికీ పలు దేశాల నుండి వచ్చిన సహాయక సిబ్బంది కూడా గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు. పేక మేడల్లా కుప్పకూలిన భవనాల శిథిలాల్లో చిక్కుకుపోయిన వారిని వెలికి తీయడం పెద్ద సవాలుగా మారింది. తాము జీవించే వున్నామని, వెలికితీయాంటూ ఆర్తనాదాలు వినబడుతున్నా వారిని చేరలేని దుస్థితి నెలకొంది. దీంతో అనేక హృదయ విదారక దృశ్యాలు కనబడుతున్నాయి. కాగా, 4700 ధ్వంసమైన భవనాల నుండి ఇప్పటివరకు దాదాపు 8వేల మందిని కాపాడినట్లు టర్కీ అధికారులు తెలిపారు.

జల్లికట్టులో అపశృతి

- వ్యక్తి దుర్మరణం
- మరో నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - వి కోట (చిత్తూరు జిల్లా)

చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో మంగళవారం నిర్వహించిన జల్లికట్టులో అపశృతి చోటుచేసుకుంది. ఒకరు మృతి చెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం... ఎర్రి నాగేపల్లి గ్రామం చివరన జల్లికట్టు నిర్వహించారు. ఎద్దులను నిలువరించే క్రమంలో ఎద్దు ఢీకొని మోర్రపల్లికి చెందిన శీనప్ప (54), మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు హుటాహుటిన వి.కోట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే శీనప్ప మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శాప్ ఎమ్‌డిని సస్పెండ్ చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అవినీతికి అడ్రస్‌గా మారిన శాప్ ఎమ్‌డి ప్రభాకరరెడ్డిని సస్పెండ్ చేయాలని, అవినీతి సొమ్మును రికవరీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న మంగళవారం ప్రకటన విడుదల చేశారు. శాప్ ఎమ్‌డి అవినీతిపై గతంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యాన ఆందోళనలు చేపట్టామని, నలుగురు డైరెక్టర్లు మీడియా ముందే అవినీతి ఆరోపణలు బయటపెట్టారని పేర్కొన్నారు. అలాగే అనర్హులకు క్రీడా కోటాలో ఉద్యోగాలు, గ్రూప్-1 పోస్టులు ఇప్పించారని విమర్శించారు. జెర్సీలు ఇవ్వకుండానే ఇచ్చినట్లు బిల్లుపెట్టడం, రూ.65 లక్షలకు టెండర్ వేస్తే అందులో పదిరెట్లు అధిక ధరకు కోట్ చేయడం, 150 హాకీ స్టిక్స్ రూ.750కు కొని రూ.1020 బిల్లు చేసుకోవడం వంటివి చేశారని పేర్కొన్నారు. సిబ్బందికి సరిగ్గా జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు దిగుతున్నారని అన్నారు. క్రీడా మైదానాలు అభివృద్ధి చేయకుండా అరకొర సదుపాయాలు చేసి బిల్లులు చేసుకోవడం పరిపాటిగా మారిందని వివరించారు. 81 సార్లు బోర్డు సమావేశాలు జరిగితే, ఒక్కసారి కూడా క్రీడలకు సంబంధించిన అంశాలు పెట్టలేదని వివరించారు. క్రీడాకారులకు ఛార్జీలు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. దీనిపై విచారణ జరిపి ఎమ్‌డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అవినీతి సొమ్మును రాబట్టి క్రీడాకారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు.

ల్యాబ్ అసిస్టెంట్ పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని పోలీస్‌శాఖ నిర్వహణలో వివిధ ప్రాంతాల్లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లలో ఖాళీగా ఉన్న 10 ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులను అవుట్‌సోర్సింగ్ పద్ధతుల్లో చేపట్టిన రిక్రూట్‌మెంట్‌కు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర అడిషనల్ డిజి ఎ రవిశంకర్ తెలిపారు. ఫిజిక్స్ విభాగంలో మూడు పోస్టులు, కెమిస్ట్రీలో రెండు, బయోలాజికల్ విభాగంలో ఐదు పోస్టులకు నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. 2022 జులై ఒకటో తేదీ నాటికి 34 ఏళ్లు ఉన్న డిగ్రీలో ఫిజిక్స్ ఉన్న బిఎస్‌సి అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. డిగ్రీకి 20 మార్కులు, రాతపరీక్షకు 50 మార్కులు, అనుభవానికి 20, ఇంటర్వ్యూకు 10 మార్కుల ఆధారంగా సెలక్షన్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను స్పీడ్ పోస్టు ద్వారా ఈ నెల 23లోపు మంగళగిరిలోని డైరెక్టర్, ఎపి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

కెవిపిఎస్ 2023 డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం 2023 డైరీని ఆవిష్కరించారు. విజయవాడలోని శ్రీశ్రీ భవన్‌లో దళిత శోషణ్ ముక్తిమంచ్ జాతీయ నాయకులు వి శ్రీనివాసరావు, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దడాల సుబ్బారావు, జి నటరాజు, సహాయ కార్యదర్శి జి క్రాంతికుమార్, నాయకులు నల్లపు కిషోర్, చింతల శ్రీనివాసులుతో కలిసి కెవిపిఎస్ 2023 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమ మహనీయుల జీవిత విశేషాలతో కూడిన డైరీని కెవిపిఎస్ తీసుకురావడం అభినందనీయమన్నారు. దళిత సమస్యల పరిష్కార జిఓలు, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు, ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టంలోని అంశాలతో కూడిన ఈ డైరీ సామాజిక సమస్యలపై పనిచేస్తున్న ఉద్యమకారులకు కరదీపికగా ఉపయోగపడుతుందన్నారు. దళిత సమస్యలు కులవివక్ష, అంటరానితనంపై సమగ్ర పరిశీలన చేసి పరిష్కారం కోసం ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించాలన్నారు. దళితులపై జరుగుతున్న దుర్మార్గ, దారుణమైన కులదురహంకార దాడులపై ఐక్య కార్యాచరణ ఉద్యమాలను చేపట్టాలని కోరారు. ప్రైవేట్‌రంగంలో రిజర్వేషన్ల అమలు కోసం, మనువాద మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

రూ. 1.34 లక్షల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

మిల్స్ విస్తరణ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 2,100మందికి ఉద్యోగాలు, 2025నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. శ్రీకాళహస్తి, పుంగనూరుల్లో ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ ఫ్యాక్టరీలు, డిఐ పైపులు, ఫెర్రో అల్లాయిస్ తయారీ కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. శ్రీకాళహస్తిలో రూ.915.43కోట్లు, పుంగనూరులో రూ.171.96కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు ఆమోదం తెలిపింది. డిసెంబరు 2023 నాటికి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, ప్రత్యక్షంగా 2,350మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా వేశారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో వెయ్యి మెగావాట్ల విండ్, మరో వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు, ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ముందుకు వచ్చింది. నాలుగు విడతలుగా రూ.10,500 కోట్ల పెట్టుబడితో 2వేలమందికి ఉద్యోగాలు కల్పించాలని, దశల వారీగా 2027నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. విశాఖపట్టంలోని కాపులుప్పాడలో మరో 100మెగావాట్ల డేటా సెంటర్ కోసం మొత్తం రూ.7,210 కోట్లు పెట్టుబడి పెట్టనుండగా, ప్రత్యక్షంగా 14,825మందికి, పరోక్షంగా 5,625మందికి ,మొత్తంగా 20,450మందికి ఉద్యోగాలు లభిస్తాయని టెక్‌పార్క్ లిమిటెడ్ పేర్కొంది. వీటితో పాటు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ముందుకు వచ్చింది. తిరుపతిలో రూ.1489.23కోట్ల పెట్టుబడి, 15వేలమందికి ఉద్యోగాలు దొరుకుతాయని అంచనా వేస్తున్నారు. ఈ కంపెనీ టెలీ కమ్యూనికేషన్ ఇంటిగ్రేషన్, సెమి కండక్టర్, ఆప్టికల్ మాడ్యూల్స్‌ను తయారు చేయనుంది.

ఎన్ఎఒబి నిర్వాసితుల పోరాటానికి వంద రోజులు

- సమస్యల పరిష్కారానికి చొరవ చూపని బిజెపి, వైసిపి
- ఇచ్చిన హామీలు అమలు చేయని ప్రభుత్వాలు

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

ఎన్ఎఒబి గేటు వద్ద ఆందోళన కొనసాగిస్తున్న నిర్వాసితులు (ఫైల్)

నేవల్ ఆల్టర్నేటివ్ ఆపరేషన్స్ బేస్ (ఎన్ఎఒబి) నిర్వాసితులు, రైతులు, చేతివృత్తిదారులతో బిజెపి, వైసిపి ఆటలాడుకుంటున్నాయి. టిడిపి కూడా గతంలో పట్టించుకోలేదు. ఎన్ఎఒబి ప్రభావిత గ్రామాల్లో రాజకీయపట్టు కోల్పోకుండా నాటకమాడుతున్నాయి తప్ప వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చడం లేదు. దీంతో, రాంబిల్లి మండలంలోని ఎన్ఎఒబి మెయిన్ గేట్ వద్ద చేపట్టిన ఆందోళనకు మంగళవారం నాటికి వంద రోజులు పూర్తయ్యాయి. 2022 అక్టోబర్ 31న ప్రారంభించిన ఆందోళన నిరవధికంగా కొనసాగుతోంది. ఇళ్లు, భూములు కోల్పోయి, చేపల వేటలేక, వర్షాలకు తరచూ పంటలు దెబ్బతినడంతో నష్టపోతున్న మత్స్యకారులు, వృత్తిదారులు, రైతులను ఉదారంగా ఆదుకోవాల్సిందిపోయి హామీలతో భ్రమలు కల్పించి మోసగించాలని ప్రధాన పార్టీలు చూస్తున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు, ఎంపి డాక్టర్ సత్యవతి, పట్టభద్రుల ఎమ్మెల్సీ మాధవ్ సమస్య పరిష్కరించే దిశగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం లేదు.

అమలుకు నోచని ఒప్పందాలు, హామీలు

మత్స్యకారులకు జెట్టీ నిర్మాణం చేపడతామని, అంతవరకు శారదా, వరాహ నదుల్లో చేపల వేటకు ఆటంకం లేకుండా చూస్తామని నిర్వాసితులతో అప్పటి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ లవ్‌అగర్వాల్ ఒప్పందం చేసుకున్నారు. 2011లో రాంబిల్లి నుంచి విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్ వరకు రెండ్రోజులపాటు పాదయాత్రగా వెళ్లిన నిర్వాసితులకు ఆయన ఇచ్చిన హామీ ఇప్పటికీ నెరవేరలేదు. మరోవైపు వరహా, శారద నదుల్లో చేపల వేటకు వెళ్లకుండా ఎన్ఎఒబి అధికారులు అడ్డుకుంటున్నారు. ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందోళన కొనసాగిస్తున్నారు. బోట్లకు నాలుగు లక్షలు ఇవ్వాలని, జెట్టీ నిర్మించే వరకూ, లేదంటే పర్మినెంట్ ఉద్యోగం కల్పించే వరకూ గతంలో హామీ ఇచ్చినట్లు నెలకు రూ.14,300 చొప్పున చెల్లించాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. నేవీ ప్రహరీకి ఆనుకొని ఉన్న చినకలవలపల్లి, కొత్తపేట, గోవిందపాలెం, వాడపాలెంను ఎన్ఎఒబి ప్రభావిత గ్రామాలుగా గుర్తించాలని ఆందోళన సాగు తోంది. కెజి.పాలెం, చినకలవలపల్లి, కొత్తపేట, గోవిందపాలెం, నేవీ కాలనీకి చెందిన పంట భూములు ఎనిమిదేళ్లుగా ముంపునకు గురికావడంతో రైతులు నష్టపోతున్నారు. పంట నష్టం జరిగిన రైతులకు ప్యాకేజీ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ఎన్ఎఒబి నిర్వాసితుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలి. ఆ దిశగా అధికార పార్టీ ఎంపి, ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలి. స్థానిక నిర్వాసితులకు 75 శాతం ఉపాధి కల్పించాలి. పలు దపాలుగా అధికారులతో జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. జెట్టీ నిర్మించే వరకు శారద, వరహా నదుల్లో చేపలు వేట చేసుకుంటున్న మత్స్యకారులందరికీ అంతరాయం కలగకుండా చూస్తామన్న హామీని అమలు పరచాలి. నిర్వాసితుల కాలనీలో సమస్యలను పరిష్కరించాలి. మేజర్ కుమారులు, కుమార్తెలకు పూర్తి స్థాయిలో ప్యాకేజీ ఇవ్వాలి. భూములు, ఉపాధి కోల్పోయిన చినకలవల పల్లి, కొత్తపేట, గోవిందపాలెం, వాడపాలెం గ్రామాలను ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలుగా గుర్తించి ప్యాకేజీ అమలు చేయాలి. కాజ్‌వేలు కట్టడంతో వర్షాలకు పంట నీటమునుగుతున్న రైతులకు ప్యాకేజీ ఇవ్వాలి. పంట పొలాలు ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి.

-కె.లోకనాథం, సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి

భూకబ్జాలు... కమీషన్లు

- ఇవీ వైసిపి నేతల అక్రమ వ్యవహారాలు : నారా లోకేష్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

చిత్తూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

మైనింగ్, అక్రమ మద్యం, కమీషన్లు, భూ కబ్జాలకు పాల్పడుతూ వైసిపి నేతలు దోచుకుతింటున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ విమర్శించారు. కమీషన్లు ఇచ్చుకోలేకే చిత్తూరుకు ఏ ఒక్క ఫ్యాక్టరీ రావడం లేదన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారంతో 13వ రోజుకు చేరుకుంది. చిత్తూరు నుంచి ప్రారంభమైన యాత్ర జీడి నెల్లూరు మండలం బంగారెడ్డిపల్లె వరకూ కొనసాగింది. చిత్తూరులోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ.. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూకబ్జాలకు పాల్పడుతున్నారని, ఇంటి నిర్మాణాలు, కాంట్రాక్టులు, ఫ్యాక్టరీల అనుమతులకు 10-20 శాతం కమీషన్ తీసుకుంటున్నారని, గుడిపాల మండలం నాగగల్లు ప్రాంతంలో 300 ఎకరాలు కబ్జా చేశారని, చిత్తూరు - తచ్చూరో రోడ్డులో ఎమ్మెల్యే అన్నకొడుకు శివకుమార్ అక్రమ మైనింగ్‌తో రూ. ఆరుకోట్లు కాజేశారని ఆరోపించారు. మైనింగ్, అక్రమ మద్యం మాఫియాకు జిల్లాను అడ్డాగా మార్చేశారని దుయ్యబట్టారు. చివరకు సిఎం రిలీఫ్ ఫండ్‌లోనూ పర్సంటేజీలు తీసుకునే దౌర్భాగ్య స్థితికి వైసిపి నాయకులు చేరుకున్నారని విమర్శించారు. తమ హయాంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు, పసుపుకుంకుమ అందిందని, జగన్ ప్రభుత్వంలో ఉద్యోగాలను ఊడగొట్టి ఇంటికి పంపించే పరిస్థితి వచ్చిందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే చిత్తూరు జిల్లాకు యూనివర్సిటీ, హంద్రీనీవా పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు నగర అధ్యక్షులు కఠారి హేమలత, పార్లమెంటరీ అధ్యక్షులు పులివర్తినాని, నాయకులు సురేంద్రకుమార్, సప్తగిరి ప్రసాద్, హేమాద్రినాయుడు పాల్గొన్నారు.

టెలి మెడిసిన్ నిర్వహణలో ఎపి ఫస్ట్

- ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె నివాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజలకు ఆధునిక వైద్య విధానాలను చేరువ చేసే ఇ-సంజీవిని టెలి మెడిసిన్ విధానం అమలులో దేశంలోనే అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె నివాస్ తెలిపారు. టెలి మెడిసిన్ విధానాన్ని బలోపేతం చేసే అంశంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయాసియా రీజియన్ మంగళవారం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంగళగిరిలోని ఎపిఐఐసి భవనంలోని వైద్యారోగ్యశాఖ కార్యాలయం నుంచి నివాస్ మాట్లాడారు. రాష్ట్రంలో టెలి కన్సల్టేషన్ సేవలను అన్ని పిహెచ్‌సిలు, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు విస్తరించినట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 27 టెలి మెడిసిన్ హబ్‌లను ఏర్పాటు చేశామన్నారు. 8,351 విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో కూడా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుతం రోజుకు 60 వేలు టెలి కన్సల్టేషన్లు నమోదవుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ 9.7 కోట్ల టెలి కన్సల్టేషన్ సేవలు నమోదు కాగా, అందులో 32 శాతం (3.1 కోట్లు) రాష్ట్రంలో నమోదయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2019 నవంబరు 7 నుంచి 330 పిహెచ్‌సిలలో ఇ-సంజీవిని పేరుతో టెలి మెడిసిన్ సేవల్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించిందన్నారు. ఆన్‌లైన్‌లోనే రోగులకు అవసరమైన మందుల ప్రిస్క్రిప్షన్లను జారీ చేస్తున్నామని వివరించారు. ప్రతి టెలి మెడిసిన్ హబ్‌లో ఒక జనరల్ ఫిజీషియన్, ఒక పిడియాట్రీషియన్, ఒక గైనకాలజిస్ట్, ఇద్దరు జనరల్ డ్యూటీ వైద్యాధికారులు పేషెంట్లకు టెలి కన్సల్టేషన్ సేవల్ని అందిస్తున్నారని తెలిపారు. సిబ్బంది, వైద్యుల సేవలపై నిత్యం సమీక్షిస్తుంటామన్నారు. కోవిడ్ మహమ్మారి విరుచుకుపడిన సమయంలో టెలి మెడిసిన్ సేవలు విస్తృత స్థాయిలో ప్రజలకు ఉపయోగపడ్డాయని అన్నారు. ఇ-సంజీవిని టెలి మెడిసిన్ సేవల్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ పనితీరును కనపబర్చి దేశంలోనే అగ్ర స్థానంలో నిలిచిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ జాయింట్ సెక్రెటరీ విశాల్ చౌహాన్ ఈ సందర్భంగా అభినందించారు.

టర్కీ, సిరియాలో సిక్కోలు వాసులు

- ఎక్కువ మంది ఉద్దానం యువకులే
- భూకంపం నేపథ్యంలో ఆందోళనలో కుటుంబసభ్యులు

టర్కీలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన యువకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఉపాధి కోసం పొట్ట చేతపట్టుకుని శ్రీకాకుళం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పదుల సంఖ్యలో టర్కీ, సిరియా ప్రాంతాలకు వలస వెళ్లారు. స్థానికంగా పనుల్లేకపోవడంతో తమకు పరిచయం ఉన్న వ్యక్తుల ద్వారా ఆ దేశాలలోని పలు ప్రాంతాలకు తరలివెళ్లారు. ముఖ్యంగా ఉద్దానం నుంచి అధిక సంఖ్యలో యువకులు అక్కడ పనిచేస్తున్నట్లు సమాచారం. సోంపేట, కంచిలి, కవిటి, వజ్రపుకొత్తూరు, పలాస తదితర ప్రాంతాల నుంచి ఫిట్టర్, వెల్డర్ తదితర పనులకు వెళ్లారు. భూకంపం సంభవించి వేలాది మంది మృత్యువాత పడ్డారన్న వార్తలతో వారి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాము క్షేమంగానే ఉన్నామంటూ అక్కడ నుంచి కొందరు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకుంటున్నారు.

కంటైనర్‌లో ఉండడం వల్లే ప్రాణాలు దక్కాయి

భూకంపం ప్రాంతానికి 200 కి.మీ దూరంలో మేం పనిచేస్తున్నాం. అక్కడ ఫిట్టర్‌గా పనిచేస్తున్నాను. సోమవారం వేకువజామున నాలుగు గంటల ప్రాంతంలో భూకంపం వచ్చింది. మేం కంటైనర్లలో నిద్రపోతున్నాం. అందులో ఉండడం వల్లే ప్రాణాలతో బయటపడ్డాం. సుమారు నిమిషం పాటు మా బెడ్స్ కదిలాయి. నిద్ర లేచి గట్టిగా కేకలు పెట్టాం. మిగిలిన వారినందరినీ లేపి బయటకు పరుగులు తీశాం. ప్రస్తుతం అంతా క్షేమంగానే ఉన్నాం.

- సైని నారాయణస్వామి, పెద్దమురహరిపురం, వజ్రపుకొత్తూరు మండలం

తీవ్ర ఆందోళన చెందాం

టర్కీలో భూకంపం వచ్చిందని టివిలో చూశాను. నా భర్త శ్యామ్ అక్కడ వెల్డర్‌గా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి చాలా ఆందోళనకు గురయ్యాం. క్షేమంగా ఉన్నట్లు మంగళవారం సాయంత్రం ఫోన్ చేసి చెప్పారు.

- తామాడ ఢిల్లమ్మ, బొడ్డపాడు, పలాస మండలం

ఏం వార్త వినాల్సి వస్తుందోనని భయపడ్డాం

నా కుమారుడు మూడేళ్లుగా టర్కీలో పనిచేస్తున్నాడు. మా బాబు ఉన్న దేశంలో భూకంపం వచ్చిందని ఊర్లో వారు చెప్పారు. ఏం అయిందో ఏమో అని చాలా ఆందోళన చెందాను. మంగళవారం సాయంత్రం ఫోన్ చేసి క్షేమంగా ఉన్నట్లు చెప్పాడు.

- చెంచల ఎక్కల (నెయ్యిల గణేష్ తల్లి) కంచిలి మండలం

రెండు నెలల కిందటే వెళ్లాడు

మా అబ్బాయి గురుదేవ్ రెండు నెలలు కిందటే టర్కీ వెళ్ళాడు. అక్కడ ఓ కంపెనీలో ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. భూకంపం వచ్చినట్టు సోమవారం ఉదయం 5 గంటలకే చెప్పాడు. దీంతో మేం ఆందోళన చెందాం. కానీ భూకంపం సంభవించిన ప్రాంతానికి మా అబ్బాయి సుమారు 300 కిలోమీటర్ల దూరంలో క్షేమంగా ఉన్నట్టు చెప్పాడు. ప్రస్తుతానికి మా అబ్బాయి ఉన్న ప్రాంతంలో పరిస్థితులు బాగున్నాయి. కానీ మళ్లీ భూకంపం వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం ద్వారా సందేశం వచ్చినట్టు చెప్పాడు.

- బి.పాపయ్యరెడ్డి, పద్మావతి, గురుదేవ్ తల్లిదండ్రులు

రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపాం

ఇండియా నుంచి తుర్కియేకు ఉపాధి కోసం రెండు నెలల క్రితం వచ్చాం. భూకంపం వచ్చినప్పుడు తొలుత మాకేమీ అర్థం కాలేదు. కంటైనర్ నుంచి బయటకు వచ్చిన తర్వాత విషయం అర్థమైంది. మళ్లీ భూకంపం వస్తుందనే భయంతో సోమవారం రాత్రంతా నిద్ర లేకుండా బిక్కుబిక్కుమంటూ గడిపాం.

-నెయ్యిల గణేశ్, ఎక్కలూరు, కంచిలి

ఏం జరిగిందో ఆలస్యంగా అర్థమైంది

సిరియా సరిహద్దుకు సుమారు 300 కిలోమీటర్ల దూరంలో తుర్కియేలోని అదానా నగరానికి సమీపంలో మేము ఉంటున్నాం. ఓ నిర్మాణ సంస్థలో పని చేస్తున్నాం. సోమవారం తెల్లవారు జామున 4.15 గంటల సమయంలో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అప్పుడు మేము కంటైనర్లో నిద్ర పోతున్నాం. భూకంపం వచ్చిన సమయంలో మా బెడ్లు అన్నీ కదలండంతో మేమంతా భయంతో నిద్రలేచి గట్టిగా కేకలు పెట్టాం. మిగతా వారందరినీ నిద్రలేపి కంటైనర్ నుంచి బయటకు పరుగులు తీశాం. ఏమి జరిగిందో తొలుత అర్థం కాలేదు. భూ కంపం వచ్చిందని ఆ తర్వాత మాకు అర్థమైంది. మా ప్రాంతంలో ఆ తర్వాత కూడా భూమి కంపించింది.

-గురుదేవ్, కవిటి, శ్రీకాకుళం జిల్లా

రోజువారీ భారం

- ఆదాయం రూ.599 కోట్లు, వ్యయం రూ.593 కోట్లు
- రోజుకు అప్పు రూ.202 కోట్లు, వడ్డీ చెల్లింపులు రూ.63 కోట్లు
- డిసెంబరు వరకు కాగ్ తేల్చిన గణాంకాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఖజానా రోజువారీ భారంతో అల్లాడుతోంది. ఆదాయం, వ్యయం, అప్పులు, వడ్డీ... ఇలా అన్ని రంగాల్లో గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా కాగ్ వెల్లడించిన లెక్కల మేరకు ఆదాయ వ్యయాలు సమానంగా కనిపిస్తుండగా, రుణాలు, వాటిపై చెల్లించాల్సిన వడ్డీల భారం అధికంగా కనిపిస్తోంది. అలాగే వ్యయ విభాగంలో రెవెన్యూ వ్యయం కన్నా పెట్టుబడి వ్యయం నామమాత్రంగానే ఉన్నట్లు తేలింది. రుణాలు కూడా ఏడాది మొత్తానికి ఉన్న పరిమితిని కేవలం తొమ్మిది నెలల్లోనే దాటిపోయినట్లు లెక్కలు చెబుతున్నాయి.

తొమ్మిది నెలల్లో (మూడు త్రైమాసికాలు కలిపి) ఆదాయం రూ.1,64,641 కోట్లుగా తేలింది. ఇందులో సొంత ఆదాయం రూ.79,506 కోట్లుగా నమోదైంది. మొత్తం ఆదాయం గమనిస్తే నెలకు సగటున రూ.18,293 కోట్లుగా ఉండగా, రోజువారీ ఆదాయం సగటున రూ.599 కోట్లుగా ఉంది. ఖర్చు మొత్తం రూ.1,63,047 కోట్లుగా నమోదుకాగా, రోజువారీ వ్యయం రూ.593 కోట్లుగా తేలింది. అంటే ఆదాయ, వ్యయాలు దాదాపు సమానంగానే ఉండటం విశేషం. కీలకమైన రుణ విభాగాన్ని పరిశీలిస్తే మొత్తం ఏడాదికి రూ.48,724 కోట్లుగా బడ్జెట్‌లో ప్రతిపాదించగా, తొమ్మిది నెలల్లోనే రూ.55,555 కోట్లకు రుణాలు చేరిపోయాయి. అంటే లక్ష్యం కన్నా అప్పుడే 114 శాతం అధికంగా రుణాలు తీసుకున్నట్లు తేలింది. ఈ రుణాలు నెలకు సగటున రూ.6,173 కోట్లుగా ఉండగా, రోజుకు రూ.202 కోట్లుగా లెక్కలు తేలాయి. ఈ రోజువారీ మొత్తం రుణం రోజువారీ సొంత ఆదాయానికి దరిదాపుల్లో ఉండటం గమనార్హం.

పెనుభారంగా వడ్డీ

తీసుకున్న రుణాలకు చెల్లించే వడ్డీ ఖజానాకు పెనుభారంగా మారుతోంది. ఈ ఏడాది ఇప్పటివరకు రూ.17,507 కోట్ల వరకు వడ్డీ చెల్లించినట్లు నివేదికలో పేర్కొన్నారు. అంటే ఒక్క వడ్డీలకే రోజుకు రూ.63 కోట్లు చెల్లిస్తున్నట్లు తేలింది. గతేడాదికన్నా ఈ ఏడాది రూ.2,300 కోట్ల వరకు వడ్డీకి అదనంగా ఖర్చు జరిగింది.

లోటుపోటే

తొలి తొమ్మిది నెలలకు లోటు భారీగా నమోదైంది. ఆదాయ లోటు 17,036 కోట్లుగా అంచనా వేయగా, అది 276 శాతంతో రూ.47 వేల కోట్లు దాటిపోయింది. ద్రవ్యలోటు కూడా రూ.48,724 కోట్లుగా బడ్జెట్‌లో ప్రతిపాదించగా, ప్రస్తుతం రూ.55,555 కోట్లకు చేరిపోయింది. ఇది అంచనా కన్నా 114 శాతం అధికం కావడం గమనార్హం.

లేపాక్షిని సందర్శించిన జి-20 ప్రతినిధులు

ప్రజాశక్తి - లేపాక్షి

సత్యసాయి జిల్లా లేపాక్షిలోని వీరభద్ర స్వామి ఆలయాన్ని జి-20 విదేశీ ప్రతినిధులు సందర్శించారు. మంగళవారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం పావగడలోని సోలార్ ప్లాంట్ సందర్శన అనంతరం లేపాక్షి ఆలయ సందర్శనకు వచ్చారు. లేపాక్షి ఆలయం వద్దకు చేరుకున్న 29 మంది విదేశీ ప్రతినిధులకు కలెక్టర్ పి.బసంత్ కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. లేపాక్షి ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర, దేవాలయ నిర్మాణం, కట్టడాలు, సభా మండపం, విజయనగర సామ్రాజ్యంలో ఆలయానికి ఉన్న ప్రాధాన్యత తదితర వివరాలను ప్రతినిధులకు అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆర్కియాలజిస్టులు సూర్యప్రకాష్, కమలహాసన్ తెలియజేశారు. వేలాడే స్తంభాన్ని చూసి వారు ఆశ్చర్యపోయారు. ఏకశిలా గణేషుడు, నాగలింగం విశిష్టత, శిల్పకళా సంపద, చరిత్ర గురించి ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. ఆలయం అద్భుతంగా ఉందని కొనియాడారు.

జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు, కౌలు రైతులు

సాగునీటి కోసం రాస్తారోకో

ప్రజాశక్తి - తాళ్లరేవు(కాకినాడ జిల్లా)

సాగునీటిని సక్రమంగా అందించాలంటూ కాకినాడ జిల్లా తాళ్లరేవులోని జైభీమ్ పేట వద్ద 216 జాతీయ రహదారిపై మంగళవారం రైతులు, కౌలు రైతులు రాస్తారోకో చేశారు. తొలుత తమ సమస్యను విన్నవించుకునేందుకు ఇరిగేషన్ శాఖ కార్యాలయానికి వచ్చారు. అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకోకు దిగారు. ఈ సందర్భంగా కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి ప్రారంభంలో నీటి ఎద్దడి తలెత్తి వందలాది ఎకరాలు బీడు బారిపోతున్నాయన్నారు. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ. 25 వేల వరకూ పెట్టుబడి పెట్టారని తెలిపారు. సుమారు 15 రోజుల నుంచి సాగునీరు అందడం లేదన్నారు. రొయ్యల చెరువులకు జిఎస్‌పిసి, ఒఎన్‌జిసి వంటి సంస్థలు నీటిని మళ్లించడమే నీటి ఎద్దడికి ప్రధాన కారణమని తెలిపారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

పిఎంజి పోర్టల్ అప్‌డేట్ చేయండి : సిఎస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసిన వివిధ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రగతి వివరాలను ఈ నెల 10వ తేదీలోగా పిఎంజి (ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూపు) పోర్టల్‌లో అప్‌డేటెడ్ వివరాలన్నీ అప్‌లోడ్ చేయాలని అధికారులకు సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయం నుంచి వివిధ పెండింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రోడ్డు రవాణా, జాతీయ రహదారులు, రైల్వే, పెట్రోలియం అండ్ నాచురల్ గ్యాస్, న్యూ రెన్యువల్ ఎనర్జీ, వైద్య, ఆరోగ్యం, ఉన్నత విద్యాసంబంధిత జాతీయ ప్రాజెక్టుల ప్రగతి వివరాలను పిఎంజి పోర్టల్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉందని అధికారులకు సిఎస్ సూచించారు. పిఎం ప్రగతి కింద ప్రధాన మంత్రి ఈ ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షిస్తునందున సంబంధితశాఖల కార్యదర్శులు ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సకాలంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిపిఎం అండ్ ఎఆర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె ప్రవీణ్ కుమార్, వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, అదనపు సిసిఎల్ఎ ఇంతియాజ్ పాల్గొన్నారు. జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి వి శ్యామలరావు, ఎపి జెన్‌కో ఎమ్‌డి శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

విసికి, మాజీ రిజిస్ట్రార్‌కు 2 రోజుల జైలు

ప్రజాశక్తి-అమరావతి

కోర్టు ధిక్కార కేసులో తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విసి జిఎస్ఆర్ కృష్ణమూర్తి, మాజీ రిజిస్ట్రార్ సిహెచ్‌సి సత్యనారాయణకు 2 రోజుల సాధారణ జైలుశిక్ష విధిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరీ మంగళవారం తీర్పు చెప్పారు. రూ.2 వేల చొప్పున జరిమానా కూడా విధించారు. జైలుశిక్షపై అప్పీల్ నిమిత్తం దాని అమలును నెల రోజులపాటు నిలుపుదల చేశారు. గెస్ట్/పార్ట్ టైం టీచర్‌గా తనను కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని వెంకట శ్రీనివాసరావు 2017లో పిటిషన్ వేశారు. ఆయన అభ్యర్థనకు అనుకూలంగా వెలువడిన ఆదేశాలు అమలు కాలేదని దాఖలైన కోర్టు ధిక్కార కేసులో తీర్పు వెలువడింది. కావాలనే కోర్టు ఉత్తర్వుల్ని అమలు చేయలేదని తేల్చింది.

కాపు రిజర్వేషన్ల కేసు 20కు వాయిదా

కాపులకు ఐదు శాతం విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు కల్పించేలా ఉత్తర్వులు ఇవ్వాలని మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరిరామజోగయ్య దాఖలు చేసిన పిటిషన్ విచారణ ఈ నెల 20కు వాయిదా పడింది. పిటిషన్ విచారణార్హత లేదని చెబుతున్న ప్రభుత్వం ఆ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని జస్టిస్ రావు రఘునందన్‌రావు ఆదేశాలు జారీ చేశారు.

భద్రత కోరుతూ పయ్యావుల రిట్

తనకు భద్రత తిరిగి కల్పించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ టిడిపి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ హైకోర్టులో రిట్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి విచారణ జరిపారు. కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డిజిపి, అనంతపురం జిల్లా ఎస్‌పి ఇతరులను ఆదేశించారు. విచారణను ఈ నెల 16కు వాయిదా వేశారు.

ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మార్పు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్తను వైసిపి మళ్లీ మార్చింది. ఉదయగిరి ఎమ్మెల్యేగా వైసిపి నుంచి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నా.. ఆయన స్థానంలో కొడమూరు ధనుంజయరెడ్డిని నియోజకవర్గ సమన్వయ కర్తగా పార్టీ అధిష్టానం నియమించింది. ఆయనపై నియోజకవర్గంలో అభ్యంతరాలు రావడంతో మెట్టుకూరు ధనుంజయరెడ్డిని నియమించింది. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అలాగే అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న శరగడం అప్పలరాజును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వైసిపి కేంద్ర కార్యాలయం తెలిపింది.

సోలార్‌కిచ్చే భూములకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

చెబుతోందని గుర్తు చేశారు. అయితే, ఇప్పుడు చేసుకున్న ఒప్పందాల ప్రకారం అదాని సంస్థకు చెల్లిస్తున్నది యూనిట్‌కు రూ.2.49 అని వివరించారు. ఈ ధరకే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ పరిశ్రమలకు యూనిట్‌కు ఏడు రూపాయలకుపైగా ఇస్తున్నారన్నారు. దీనికితోడు విద్యుత్తు సుంకం, ట్రూఅప్ పేరుతో అదనపు బాదుడు వేస్తుండడంతో ఆ పరిశ్రమలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనుగుణంగా విద్యుత్తు ధరలను ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సమీక్షించి ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై రైతుల్లో, ప్రజల్లో అవగాహన కల్పించి పోరాటాలకు సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సిపిఎం నాయకులు జి.ఓబులు, జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

మౌనం వీడాల్సిందే...!

(మొదటిపేజీ తరువాయి)

కాంట్రాక్టులను అప్పగించారన్నారు. అదానీ ఎన్నడూ డ్రోన్లను తయారు చేయలేదని, హెచ్ఎఎల్ వాటిని తయారు చేసిందని చెప్పారు. మోడీ ఇజ్రాయెల్ వెళ్లిన తరువాత, అదానికి కాంట్రాక్టు దక్కిందని అన్నారు. ఒకప్పుడు అదానీ విమానంలో మోడీ ప్రయాణించేవారని, ఇప్పుడు మోడీ విమానంలో అదానీ ప్రయాణిస్తున్నారని అన్నారు. గుజరాత్‌లో ఇదివరకు జరిగినదే ఇప్పుడు దేశంలో జరుగుతున్నదని ఆయన ఎద్దేవా చేశారు. గడచిన ఇరవయ్యేళ్ళలో బిజెపికి అదాని ఎంత సొమ్ము ఇచ్చారని, ఎలక్టొరల్ బాండ్ల ద్వారా ఎంత ముట్టజెప్పారని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. శ్రీలంకలో ఇంధన కాంట్రాక్టులను కూడా అదానికి వచ్చేలా ప్రధాని మోడి పనిచేస్తున్నారంటే అంత అనుబంధం ఏమిటో చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. అగ్నివీర్ పథకంపైనా రాహుల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆలోచనల నుంచి పుట్టుకొచ్చిన వినాశకర పథకమని తప్పుబట్టారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గురించి రాష్ట్రపతి ప్రసంగంలో లేవని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

జీతాల కోసం ప్రతినెలా ఎదురుచూపులేనా?

- యుటిఎఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతినెలా ఒకటో తేదీన చెల్లించాల్సిన జీతాలు ఏడో తేదీ వచ్చినా చెల్లించకపోవడం, ప్రతినెలా ఉపాధ్యాయులు జీతాల కోసం ఎదురు చూడాల్సి రావడం సరికాదని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన పేర్కొంది. ఈ మేరకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. కొద్దికాలంగా ఒకటో తేదీన జీతాలు పడటం లేదని, ఎప్పుడు పడతాయో చెప్పేవారు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతం మీద ఆధారపడ్డ ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సకాలంలో బ్యాంకులో అప్పులు చెల్లించలేకపోవడం వల్ల డిఫాల్టర్లుగా మారాల్సి వస్తోందని పేర్కొన్నారు. 20 రోజులు పనిచేయించుకుని ఒకటో తేదీన జీతాలు చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని వివరించారు. దీనికి ప్రభుత్వం విస్మరించడం తగదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నెల జీతం వెంటనే చెల్లించాలని, రాబోయే కాలంలో ఒకటో తేదీన జీతాలు జమచేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

మా భూములు మాకే సొంతం

- గ్రానైట్ పేరుతో ప్రభుత్వం తీసుకున్న భూములను దున్నిన దళితులు
- కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు

తమ భూముల్లో సమావేశమైన దళితులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట (పల్నాడు జిల్లా)

గ్రానైట్ పేరుతో అక్రమంగా ప్రభుత్వం తీసుకున్న తమ భూముల్లో తాము యథావిధిగా వ్యవసాయం చేస్తామని దళితులు తేల్చిచెప్పారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం మురికిపూడిలో ప్రభుత్వం తీసుకున్న భూముల్లో మంగళవారం సాగు పనులు చేపట్టి ట్రాక్టర్తో దున్నుకున్నారు. వీరికి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), వ్యవసాయ కార్మిక సంఘం మద్దతుగా నిలిచాయి. ఈ సందర్భంగా కెవిపిఎస్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ.. 60 మంది దళితులకు 65 ఎకరాలను కేటాయిస్తూ 1978లో అప్పటి కలెక్టర్ డికెటి పట్టా ఇచ్చారని, అప్పటి నుంచి ఆ భూములను వారు సాగు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ భూముల్లో గ్రానైట్ ఉన్నట్లు గత ప్రభుత్వ హయాంలో గుర్తించగా ప్రస్తుత ప్రభుత్వం ఆ భూములను గ్రానైట్ తవ్వకం కోసం లీజుకిచ్చిందని తెలిపారు. ఇందుకుగాను ఆ భూములను దళితులు సాగు చేసుకోవడం లేదనే తప్పుడు ధ్రువపత్రాన్ని (ఎన్ఒసి) రాజకీయ ఒత్తిళ్లతో తహశీల్దార్ జారీ చేశారని విమర్శించారు. దళితుల భూములకు సాగు హక్కు కల్పించాలని, ఎన్ఒసిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బాధితులతోపాటు అన్ని గ్రామాల వారిని కూడగడతామని, ఇలా మండలంలో ఎక్కడ భూములు తీసుకున్నా ఉద్యమిస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ.. అనంతపురానికి చెందిన మూడు సంస్థలకు క్వారీయింగ్కు అనుమతి ఇవ్వడంపై బాధితులు కోర్టును ఆశ్రయించగా ఆ స్టైన్ కమిటీ చైర్మన్ అయిన స్థానిక మంత్రికి, తహశీల్దార్కు కోర్టు నోటీసులు ఇచ్చిందని, అయినా క్వారీయింగ్ ఆపడం లేదని అన్నారు. ఈ సందర్భంగా క్వారీయింగ్ సంస్థల ప్రతినిధులు, పోలీసులు అక్కడికి వచ్చి పరిస్థితిని పరిశీలించారు. దళితులు తమ సమస్యను వారికి చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.విల్సన్, బాధిత దళిత రైతులు పాల్గొన్నారు.

9 నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం

13న పుస్తక ప్రియుల పాదయాత్ర

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఈనెల తొమ్మిది నుంచి 19వ వరకు విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్లో 33వ విజయవాడ పుస్తక మహోత్సవం నిర్వహించనున్నట్లు బుక్ ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షులు వి.విజయకుమార్, టి.బాబ్జీ తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. పుస్తక మహోత్సవాన్ని రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ప్రారంభిస్తారని, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రత్యేక అతిథిగా పాల్గొంటారని చెప్పారు. 13న సాయంత్రం నాలుగు గంటలకు మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల నుంచి బెంజిసర్కిల్ మీదుగా పుస్తక మహోత్సవ ప్రాంగణం వరకు పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు పుస్తక ప్రదర్శన, పుస్తకావిష్కరణలు, సాహిత్య కార్యక్రమాలు, సదస్సులు ఉంటాయన్నారు. విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించి ముగింపు రోజున విజేతలకు బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. పుస్తక మహోత్సవంలోని అన్ని స్టాల్స్లో పుస్తకాలపై పది శాతం రాయితీ ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలో సుమారు 120కిపైగా పబ్లిషర్స్ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారని, వీరి కోసం 250 స్టాల్స్ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి కె.లక్ష్మయ్య, పలువురు పాల్గొన్నారు.

ఎపిఎమ్డిసి సరికొత్త రికార్డు

- బెరైటీస్ ద్వారా 10 నెలల్లో రూ.వెయ్యి కోట్ల రెవెన్యూ
- విసి అండ్ ఎమ్డి విజి వెంకటరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపిఎమ్డిసి ఈ ఆర్థిక సంవత్సరంలో బెరైటీస్ ద్వారా కేవలం 10 నెలల్లోనే రూ.1000 కోట్లు రెవెన్యూను ఆర్జించిందని, సంస్థ పురోగతిలో కొత్త మైలురాయిని అధిగమించిందని ఎపిఎమ్డిసి విసి అండ్ ఎమ్డి విజి వెంకటరెడ్డి తెలిపారు. విజయవాడలోని ఎపిఎమ్డిసి కార్యాలయంలో రూ.1000 కోట్లు రెవెన్యూను అధిగమించిన సందర్భంగా మంగళవారం కేక్ కట్ చేశారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా మంగంపేటలో ఎపిఎమ్డిసి బెరైటీస్ గనులను నిర్వహిస్తోందని, ప్రపంచంలోనే అతిపెద్ద బెరైటీస్ నిక్షేపాలతో కూడిన ప్రాజెక్టు నుంచి ఉత్పత్తి చేస్తున్న ఖనిజం ప్రపంచ వ్యాప్తంగా 30 దేశాలకు ఎగుమతి అవుతోందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు, సహజ వాయువు ఉత్పాదక కంపెనీలకు మంగంపేట బెరైటీస్ వాటా 25 శాతం ఉండటం విశేషమన్నారు. మొత్తం మంగంపేటలో 74 మిలియన్ టన్నులు బెరైటీస్ నిల్వలు ఉన్నాయని, వీటిలో ఇప్పటి వరకు 40 మిలియన్ టన్నుల ఖనిజాన్ని వెలికితీశామన్నారు. సిఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకువచ్చిందని, ఏటా మూడు మిలియన్ టన్నుల బెరైటీస్ ఉత్పత్తి లక్ష్యానికి గాను కేవలం 10 నెలల్లోనే ఎంపిఎమ్డిసి 2.6 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించి రూ.వెయ్యి కోట్లు ఆదాయాన్ని ఆర్జించిందన్నారు. మంగంపేట బెరైటీస్ మైనింగ్లో సి, డి, గ్రేడ్ ఖనిజ నిల్వలు దాదాపు 7.8 మిలియన్ టన్నుల వరకు విక్రయించాల్సి ఉందన్నారు. భువనేశ్వర్కు చెందిన సిఎస్ఐఆర్-ఐఎంఎంటి పరిశోధనా సంస్థ భాగస్వామ్యంతో బెనిఫికేషన్ చేసేందుకు అవసరమైన సాంకేతికతను సమకూర్చుకోవడంతోపాటు ఆ ఖనిజాన్ని విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎపిఎమ్డిసి వైస్ ప్రెసిడెంట్ బిపిన్కుమార్, అడ్వైజర్ కె నాగేశ్వరరావు, జనరల్ మేనేజర్లు టి నతానేయల్, ఆళ్ల నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం వెళ్లే యాత్రికులకు ఆర్టిసి ప్రత్యేక ప్యాకేజీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్టిసి బస్సుల్లో శ్రీశైలం వెళ్లే యాత్రికులకు నేరుగా ప్రత్యేక దర్శనం కల్పించేందుకు దేవాదాయశాఖతో ఎపిఎస్ఆర్టిసి ఒప్పందం చేసుకుంది. ఈ నెల 9 నుంచి ఆర్టిసి బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు శ్రీశైలం దేవస్థానంలో ప్రత్యేక దర్శనం చేయించేందుకు చర్యలు తీసుకుంది. రోజుకు 1,075 దర్శనం టికెట్లను శ్రీశైలం దేవస్థానం ఆర్టిసి ప్రయాణికుల కోసం కేటాయించింది.

ఆర్టిసి ప్రయాణికులు ఈ దర్శన టికెట్లను ఆన్లైన్లో ఆర్టిసి పోర్టల్లో గానీ, నేరుగా బస్సులో గానీ తీసుకునేలా వెసులుబాటు కల్పించింది. మొత్తం 1,075 దర్శనం టికెట్లలో 275 స్పర్శ దర్శనానికి, అతి శీఘ్ర దర్శనానికి 300, శీఘ్ర దర్శనానికి 500 టికెట్లను కేటాయించారు. స్పర్శ దర్శనం చేసుకునేవారు రూ.500, అతి శీఘ్ర దర్శనం టికెట్కు రూ.300, శీఘ్ర దర్శనానికి రూ.150ను బస్సు ఛార్జీలకు అదనంగా చెల్లించాలని ఆర్టిసి ఎమ్డి ద్వారకా తిరుమలరావు తెలిపారు. శ్రీశైలం బస్టాండులో ఈ దర్శనం టికెట్లతో వచ్చిన వారికి సహాయకులుగా తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

రీజనల్ ఆఫీస్: ఫస్ట్ ఫ్లోర్, ప్లాట్ నెం.50, రోడ్డు నెం.3, శ్రీనగర్ కాలనీ, బంజారా హిల్స్, హైదరాబాద్-73.
ఫోన్ : 040-23732074
ఇ-మెయిల్ : 350@ktkbank.com
వెబ్సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

1) M/s. శ్రీ రాధాకృష్ణ ఏజెన్సీస్, తరపున యజమాని: ఎ.హైమావతి, 2) శ్రీ అద్దేపల్లి రాధాకృష్ణ మనోహర్, తండ్రి: Aubsrkya గుప్త, వ.నెం.(1) & (2) వ్యాపారాన్ని కలిగిఉన్న కమ్యూనికేషన్ చిరునామా: డోర్ నెం. 25/312-6, జగన్నాధపురం, మచిలీపట్నం-521001. **3) శ్రీ సుధాకర్రావు టి., తండ్రి: జాగా రావు,** చిరునామా: డోర్ నెం.25/312-6, జగన్నాధపురం, మచిలీపట్నం-521001.

మీలోని నెం.**1) M/s. శ్రీ రాధాకృష్ణ ఏజెన్సీస్, తరపున యజమాని: ఎ.హైమావతి, మెయిన్ అకౌంట్ హోల్డర్,** మీలోని నెం. **2) శ్రీ అద్దేపల్లి రాధాకృష్ణ మనోహర్, తండ్రి: Aubsrkya గుప్త** మరియు మీరు నెం.**3) శ్రీ సుధాకర్రావు టి., తండ్రి: జాగా రావు** హామీదారులుగా మా విజయవాడ మెయిన్ బ్రాంచ్ వద్ద **రూ.8,00,000/-** కొరకు **PSOD A/C NO.7917000600199701, రూ.1,85,000/-** కొరకు **PSTL A/C NO. 7917001800036901 DT. 11.11.2020,** క్రింద రుణాన్ని వినియోగించుకున్నారు. అవి **09.08.2022** న నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది మరియు సంబంధిత పార్టీలకు **30.12.2022** న బ్యాంక్ అధీకృత అధికారిచే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) & (3) క్రింద వివరమైన డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI చట్టం క్రింద చర్య తీసుకోబడింది. సదరు డిమాండ్ నోటీసు పైన తెలిపిన చిరునామాకు తిరుగు రసీదులతో స్పీడ్ పోస్ట్ ద్వారా పంపగా అది బట్వాడా కాకుండా తిరిగి వచ్చింది, అందువలన SARFAESI చట్టం 2002లోని విధానాలను పరిశీలించడం ద్వారా ఈ నోటీసు రూపంలో డిమాండ్ నోటీసు అంశాలను మేము ప్రచురించినాము. **30.12.2022 నాటికి మొత్తం బ్యాలెన్స్ రూ.10,16,931.22/- క్రింద విధంగా ఉంది.**

ఖాతా నెం. & స్వభావం	చెల్లించవలసిన బకాయి	వడ్డీరేట (నెలవారీ చక్ర వడ్డీ)	తేదీ వరకు వడ్డీ గణించబడింది	తేదీ నుండి కలపవలసిన వడ్డీ
PSOD A/C NO. 7917000600199701	రూ.8,47,245.22	12.7%	30.11.2022	01-12-2022
PSTL A/C NO. 7917001800036901	రూ.1,69,686.00	10.32%	30.11.2022	01-12-2022
TOTAL	రూ.10,16,931.22			

మీరు సదరు మొత్తాన్ని ఈ పత్రికా ప్రకటన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

తనఖా పెట్టిన ఆస్తి (సెక్యూర్డ్ ఆస్తి) సంక్షిప్త వివరణ

ఎ.పి., కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామము, జక్కంపూడి పంచాయతీ ఆఫీస్ దగ్గర, నార్త్ వెస్ట్ రోడ్డు, వస్త్రలత ప్లాట్స్, సర్వే నెం.107/ఎ, VGTUDA యల్.పి.నెం.9/95 క్రింద 106 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.46ఎ రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి.

ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులు ముగిసేలోగా మీ రుణ బాధ్యతను పూర్తిగా చెల్లించడంలో మీరు విఫలమైన సందర్భంలో బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిగా పైన తెలిపిన సెక్యూరిటీలు అమలు చేయుటకు నేను ఉద్దేశిస్తున్నాను.

తదుపరి, బహిరంగ వేలము లేదా టెండర్లు కోరుట కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే తనఖా విడిపించుకొనుటకు సమయం అందుబాటులో ఉంటుందని చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరుచున్నాము.

ప్రదేశం : హైదరాబాద్
తేది : 07-02-2023
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

చేతికొచ్చిన పంటల ధ్వంసం దారుణం

గ్రీన్ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతుల ఆందోళన

ప్రజాశక్తి - కొయ్యలగూడెం (ఏలూరు)

చేతికొచ్చిన పంటలను ధ్వంసం చేస్తూ గ్రీన్ఫీల్డ్ హైవే కోసం రోడ్డు నిర్మాణం చేపట్టడాన్ని నిరసిస్తూ ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం పొంగుటూరులో బాధితులు ఆందోళన చేశారు. చెరకు, వరి తదితర పంటలు మధ్య దశలో ఉన్నాయని వాటిని దున్నేస్తే తీవ్రంగా నష్టపోతామని, నెల రోజుల వరకు రోడ్డు నిర్మాణం చేపట్టవద్దని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఆందోళననుద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతులను భయపెట్టి బలవంతంగా భూములు లాక్కోవడమే కాకుండా పంటలను ధ్వంసం చేస్తూ రోడ్డు పనులు చేపట్టడం అన్యాయమన్నారు. ఆర్బిట్రేషన్ ద్వారా రైతులకు పరిహారం పెంచి ఇస్తామని వాగ్దానం చేసి, అందుకు భిన్నంగా అధికార యంత్రాంగం వ్యవహరించడం దుర్మార్గమని పేర్కొన్నారు. నెలరోజుల పాటు పనులు నిలుపుదల చేయాలని కోరారు. గ్రీన్ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు కొడవటి రామకృష్ణ, మార్ని శ్రీనివాస్, ముళ్లపూడి అశోక్,గేలం అప్పారావు, పసల శ్రీనివాసరావు మాట్లాడారు. అధికారులు, పోలీసులు, హైవే కాంట్రాక్టర్లు కుమ్మక్కై దౌర్జన్యంగా పంటలను ధ్వంసం చేస్తూ రోడ్డు పనులు చేయడం తగదన్నారు. నిర్వాసితుల సమస్యలపై జిల్లా కలెక్టర్ను కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తొలుత పొంగుటూరు, ఎర్రంపేట, ఏడువాడలపాలెం, కన్నాయగూడెం గ్రామాల గ్రీన్ఫీల్డ్ హైవే రైతుల సమావేశం జరిగింది. న్యాయం జరిగే వరకు పోరాడాలని సమావేశంలో తీర్మానించారు. న్యాయం కోసం పోరాడుతున్న రైతులపై పోలీసుల దౌర్జన్యం నశించాలని, జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు పసుపులేటి మోహన రావు, గేలం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న రైతులు, నేతలు

నేడు కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పౌరసరఫరాలశాఖ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఉదయం 9 గంటలకు రాష్ట్రస్థాయి కమాండ్ కంట్రోల్ రూమ్ను పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ప్రారంభిస్తారని పౌరసరఫరాలశాఖ కమిషనరు హెచ్ అరుణ్కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కమాండ్ సెంటర్ ఉదయం 10 గం.ల నుంచి సా.6.00 గం.లవరకు పని చేస్తుందని, ఎంఎల్ఎస్ గోడౌన్లను, రైస్ మిల్లులు, స్టేజీ-1, 2 రవాణా ధాన్యం సేకరణ, ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి అక్రమాలకు పాల్పడకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

'e' Procurement Tender Notice No. 77/2022-23/SE(W-II)/EE-IV/DB/GVMC, Date : 04-02-2023

Tender Notice No. : 77/2022-23/SE(W-II)/EE-IV/DB/GVMC, Date: 04-02-2023
Number of Works - 11, Value of works Rs. 1599.04 Lakhs
Tender Opening Date : 06-02-2023, Closing Date : 14-02-2023
Note : Further details ate http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-IV Cell No. 8187897572
Note : For any other details required in respect of above Tender Notice, Please Contact E.E-IV:@ **www.apeprocurement.gov.in website.**
Sd/- COMMISSIONER, GVMC

ఆరేళ్లలో 3,552 విదేశీ కంపెనీల మూత

న్యూఢిల్లీ : భారత్లో పెట్టుబడులు, కార్యకలాపాలకు అనేక విదేశీ కంపెనీలు అనాసక్తి చూపుతున్నాయని ప్రభుత్వ గణంకాలు చెబుతున్నాయి. గడిచిన ఆరేళ్లలో వేలాది విదేశీ కంపెనీలు మూత పడ్డాయి. 2017 నుంచి 2022 మధ్య భారతదేశంలో మొత్తం 3,552 విదేశీ కంపెనీలు, విదేశీ కంపెనీల అనుబంధ సంస్థలు మూసివేయబడ్డాయని మంగళవారం రాజ్యసభకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రాతపూర్వకంగా తెలిపింది. ప్రతీ కంపెనీ తన కార్యకలాపాలను మూసివేయాలనేది ఆ యాజమాన్య ప్రత్యేక నిర్ణయమని పేర్కొంది. ఇక్కడి తన బ్రాంచ్ ఆఫీసు ఆపరేషన్ నిలిపివేయడం వంటి అంశాలు ఉండవచ్చని తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంజూరు చేసిన అనుమతి లేదా లైసెన్స్ మొదలైన వాటి చెల్లుబాటు గడువు ముగియడం, మాతృ సంస్థ యొక్క వ్యాపార విధానం మార్పు కారణంగా దాని కార్యకలాపాలను ప్రారంభించకపోవడం, కంపెనీని మూసివేయడం, ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత తన కార్యాలయాలను రద్దు చేసుకోవడం తదితర ప్రక్రియలు విదేశీ కంపెనీల అనుబంధ సంస్థలను మూసివేయడానికి ప్రధాన కారణాలని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రస్తుతం దేశంలో 14,137 క్రియాశీల విదేశీ అనుబంధ సంస్థలు పని చేస్తున్నాయని వెల్లడించింది.

ప్రీమియం మార్కెట్లో 65% వాటా

సామ్సంగ్ వెల్లడి

హైదరాబాద్ : భారత ప్రీమియం స్మార్ట్ఫోన్ విభాగంలో సామ్సంగ్ 65 శాతం మార్కెట్ వాటాతో ఆధిపత్యాన్ని కలిగి ఉందని సామ్సంగ్ ఇండియా మొబైల్ బిజినెస్ జనరల్ మేనేజర్ అక్షయ్ గుప్తా అన్నారు. మంగళవారం హైదరాబాద్లో ఆయన సామ్సంగ్ గెలాక్సీ ఎస్23 సిరీస్ ఫోన్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వారం గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించిన ఈ ఫోన్కు భారత్లో 24 గంటల్లోనే 1.40 లక్షల ప్రీ బుకింగ్లు వచ్చాయన్నారు. రూ.1 లక్ష పైబడిన ఫోన్ల ప్రీమియం కేటగిరీలో సామ్సంగ్కు 65 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు. ఈ కేటగిరిలో పరిశ్రమ 35 శాతం వృద్ధిని నమోదు చేస్తే.. సామ్సంగ్ 70 శాతం పెరుగుదలను సాధిస్తుందన్నారు. ఈ ఏడాది రెండంకెల వృద్ధిని నమోదు చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్23 సిరిస్లో ఏడు వేరియంట్లను ఆవిష్కరించగా.. వీటి ధరల శ్రేణి రూ.74,999 నుంచి రూ.1,54,999గా ఉంది. వీటిపై వడ్డీ లేని ఇఎంఐ సౌలభ్యాన్ని కల్పిస్తున్నామని అక్షయ్ గుప్తా తెలిపారు.

గెలాక్సీ ఎస్23 సిరీస్ ఫోన్లను ఆవిష్కరిస్తున్న అక్షయ్ గుప్తా

బోయింగ్లో 2వేల మందిపై వేటు..!

వాషింగ్టన్ : ఆర్థిక మాంద్యం భయాలతో విమానాల తయారీ దిగ్గజ కంపెనీ బోయింగ్ ఉద్యోగుల తొలగింపునకు కసరత్తును ప్రారంభించింది. అమెరికాలోని అనేక ఐటి, ఐటియేతర కంపెనీలు వరుసగా సిబ్బంది ఉద్వాసనలకు వరుస కడుతున్న విషయం తెలిసిందే. తాజాగా బోయింగ్ కంపెనీ తమ ఫైనాన్స్, హెచ్ఆర్ విభాగాల్లో ఈ ఏడాది 2000 మంది ఉద్యోగులను తొలగించాలని యోచిస్తోందని రిపోర్టులు వస్తున్నాయి. 2022లో 15,000 మందిని నియమించుకున్న ఈ కంపెనీ.. 2023లో మరో 10,000 మందిని తీసుకుంటామని ఇది వరకు ప్రకటించింది. తాజాగా ఆ ప్రయత్నాలను విరమించుకుంది. తమ మూడో వంతు ఉద్యోగులను భారత్లో టాటా కన్సల్టింగ్ సర్వీసెస్కు అవుట్సోర్సింగ్ చేస్తామని కంపెనీ పేర్కొంది. తయారీ, ఉత్పత్తి అభివృద్ధిపై అధిక నిధులు వెచ్చించేందుకు ఈ చర్యలు చేపడుతున్నామని బోయింగ్ పేర్కొంది.

ఎస్బిఐ నూతన ఆఫీసు ప్రారంభం

ప్రజాశక్తి -హైదరాబాద్ : నగరంలోని గచ్చిబౌలిలో ఎస్బిఐకు చెందిన సైబరాబాద్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం (ఎఒ) ప్రారంభం జరిగింది. దీనిని ఎస్బిఐ చైర్మెన్ దినేశ్ ఖరా లాంచనంగా ప్రారంభించారు. సైబరాబాద్ ఏఓ డీజీఎం శ్రీరా మ్ సింగ్, సిబ్బందికి దినేష్ ఖరా ఈ సందర్భంగా అభినందన లు తెలిపారు. వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించాలని ఈ కార్యక్రమంలో దినేశ్ ఖరా చెప్పారు. బ్రాంచ్ లలో ఉన్న సిబ్బంది.. బ్యాంకు అంబాసిడర్లు అని ఆయన నొక్కి చెప్పారు. 36 మంది కూర్చోగలిగే స్కూల్ బస్సు ను దినేశ్ ఖరా.. సాయి సేవా సంఘ్కు, రోహిణీ ఫౌండేషన్కు మొబైల్ డెంటల్ కేర్ వ్యాన్ను డొనేట్ చేశారు. ఈ కార్యక్రమం లో అశ్విని కుమార్ తివారీ, ఓమ్ ప్రకాశ్ మిశ్రా, అమిత్ ఝింగ్రాన్, మంజు శర్మ, దేవాశిశ్ మిత్ర, నవీన్ కుమార్ ఝా, జితేంద్ర కుమార్ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయము: మహీంద్రా టవర్స్, పి.కే.కుర్నే చౌక్, వర్లి, ముంబాయి-400 018
బ్రాంచ్ కార్యాలయం : ఇంటి నెం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్హెచ్-5 రోడ్డు, విజయవాడ-520008

స్వాధీనతా ప్రకటన
(స్థిర ఆస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు - 2002 యొక్క రూలు 8(1) చూడండి

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 (54/2002) పరిధిలో మెసర్స్ మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి "MRHFL"గా సూచితమైనది). సాధన హౌస్, 4వ అంతస్తు, మహీంద్రా టవర్స్, పి.కె. కర్నేచౌక్, వర్లీ, ముంబాయి-400018, మహారాష్ట్ర - ఇండియా వద్ద తమ రిజిష్టర్డు కార్యాలయం మరియు బ్రాంచి కార్యాలయం ఇంటి నెం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్హెచ్-5 రోడ్డు, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్. వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్సు-2002 రూలు 3తో కూడిన 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలు (సహ-రుణగ్రహీతలు) / సహ-రుణగ్రహీతలు / హామీదారులు అయిన **రెడ్డి సురేష్ (రుణగ్రహీత), రెడ్డి సంగమేశ్వరరావు (సహ-రుణగ్రహీత)**లను నోటీసులో తెలిపిన **రూ.13,18,191.00 (పదమూడు లక్షల పద్దెనిమిది వేల నూట తొంభై ఒక్క రూపాయలు మాత్రమే)** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా డిమాండ్ నోటీసు తేది **01 జులై 2022** జారీ చేసినారు. లోను అగ్రిమెంట్ నెం.**XSEMVJW00531957.**

పైన తెలిపిన రుణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, కనుక పైన తెలిపిన రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు యొక్క 8వ రూలుతో కూడిన సదరుచట్టం 13వ విభాగం (4)వ ఉపవిభాగం పరిధిలో సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **06 ఫిబ్రవరి 2023**న స్వాధీన పరచుకొనినారు.

ప్రత్యేకంగా పైన తెలిపిన రుణగ్రహీతలను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు **రూ.13,18,191.00 (పదమూడు లక్షల పద్దెనిమిది వేల నూట తొంభై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను.

చట్టంలోని 13వ విభాగం (8)వ ఉపవిభాగం పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు రుణగ్రహీతకు తగిన సమయం లభించునని సూచించటమైనది.

స్థిర ఆస్తి వివరణ

'ఎ' షెడ్యూలు

కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రారు వారి పరిధి. గుణదల ఎస్ఆర్ఒ, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన రామవరప్పాడు. గ్రామ రీ సర్వే నెం.1.21/6 ర్లు దాఖలా 100 చ.గ.లు సంపూర్ణమైన ఆస్థికి సరిహద్దులు: **తూర్పు :** దాసరి చినలక్ష్మయ్య గారి ఆస్థి, **దక్షిణం :**4 అ.లు వెడల్పు గల బజారు, **పడమర :** దాసరి సాంబశివరావు గారి ఆస్థి, **ఉత్తరం :** తుమ్మల కోటేశ్వరరావు గారి ఆస్థి

ఈ హద్దుల మధ్యనున్న 100 చ.గజాలు లేదా 83.61 చ.మీటర్లు విస్తీర్ణపు స్థలం నందు అనిర్దిష్టపు జాయింట్ హక్కు అనగా 13 చ.గజాలు లేదా 10.86 చ.మీటర్లు స్థలం మరియు

'బి' షెడ్యూలు

సదరు పై ఎ- షెడ్యూలు దాఖలా మొత్తం స్థలములో నిర్మించబడిన విజయదుర్గ రెసిడెన్సీ అను పేరు గల గ్రూప్ హౌస్ నందలి ఫస్టు ఫ్లోరులోని ఫ్లాట్ నెం. F.F.2 కు సంపూర్ణ ఆస్థి సరిహద్దులు : **తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :**F.F.1 దాఖలా ఆస్థి, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై

ఈ హద్దుల మధ్య గల సుమారు 350 చ.అ.లు ప్లింతేరియా గల ప్లాటు, 70 చ.అ.లు కామన్ ఏరియా, 25 చ.అ.లు టూ వీలర్ పార్కింగ్తో సహా గల ప్లాటు. సదరు ప్లాటుకు సంబంధించిన యావద్విశిష్ట కలప వగైరా సామాను సహా, అందలి ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సదరు గృహసముదాయమునకు సంబంధించిన కామన్ ఏరియాస్ మరియు కామన్ ఫెసిలిటీస్ అనగా మెట్లు, వాటర్, డ్రైనేజి వగైరాలలో జాయింటు వాడకపు హక్కులతో సహా మాకు గల యావత్తు ఈజ్మెంట్ హక్కులు.

తేది: 06-02-2023
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి
మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
డిమాండ్ నోటీసు
రిజిస్టర్డ్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదా పేట, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinance.com
రీజినల్ ఆఫీస్: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, టి 19 టవర్స్, కర్బల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003.

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారుల మీ స్థిరాస్తులను తాకట్టుపెట్టుట ద్వారా హెచ్హెచ్ఎఫ్ఎల్ నుండి గృహ రుణాలు/ఆస్తి సదుపాయంపై రుణం పొందారు. వాటిని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు.మీ రుణాలు నాన్ పెర్ఫామింగ్ అసెట్స్గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 అమలులోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేసింది. చివరిగా తెలిసిన చిరునామాలకు బకాయిల రికవరీ కోసం నోటీసులు పంపబడినవి అయితే అవి తిరిగి ఇవ్వబడలేదు. అందులో ఉన్న సమాచారం ఏమంటే మీపై కంటెంట్ రూపేనా ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే సెక్షన్ 13 (2) ప్రకారం మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ఇక్కడ ప్రచురించబడుచున్నది.
రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయి మొత్తం, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరలు ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి.

క్ర.సం	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారులు యొక్క పేర్లు/ఎల్ఎఎన్/లోన్ మొత్తం/శాఖ	ఎన్పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	1. శ్రీ. మస్తాన్ మహమ్మద్, హౌ.నం.13-6-434/ఎ/168, సర్దార్ బాగ్ లంగర్ హౌస్ గోల్కొండ హైదరాబాద్ తెలంగాణ-500008. సర్దార్ బాగ్ లంగర్ హౌస్ గోల్కొండ, మెట్రో, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, ఇండియా-500008. 2. శ్రీమతి. ఉన్నిసా జెబా, హౌ.నం.13-6-434/ఎ/168 సర్దార్ బాగ్ లంగర్ హౌస్ గోల్కొండ హైదరాబాద్ తెలంగాణ-500008, సర్దార్ బాగ్ లంగర్ హౌస్ గోల్కొండ, మెట్రో, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, ఇండియా-500008. AP/HDB/LBNG/A000000103, రూ. 29,00,000/- (ఇరవై తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే)	31/12/2022	23/01/2023 మరియు రూ॥ 25,40,5౹ూ17/- (ఇరవై ఐదు లక్షల నలభై వేల ఐదు వందల పదిహేడు రూపాయలు మాత్రమే)
	వడ్డీ సృష్టించబడిన దానికి సంబంధించి సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, ప్రస్తుత కొరిటెపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా టౌన్ సర్వే కాని గోరంట్ల గ్రామం డో.నం. 476 ఎసి. 10-06 సెంట్లు. ప్లాన్ ద్వారా ప్లాట్లుగా విభజించిన సైట్ యొక్క బేరింగ్ ప్లాట్ నం.ఎ-656 విస్తీర్ణం 200 చ.గజాలు.ఉన్న హద్దులు: తూర్పు: ప్లాట్ నం.ఎ-862 యొక్క సైట్-33'4, పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు-33'4", ఉత్తరం: ప్లాట్ నం.ఎ-657 యొక్క సైట్-54'-0", దక్షిణం: ప్లాట్ నం.ఎ-655 యొక్క సైట్-54'-0'. ఈ సరిహద్దుల పరిధిలో 200 చ.గజాలు. లేదా 167-23 చ.మీటర్లు. ఖాళీ స్థలం మాత్రమే.		

పైన పేర్కొన్న రుణగ్రహీతలు యు/ఎస్ 13(2) నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల లోపు బకాయిల చెల్లింపులు చేయాలని సూచించారు. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, యు/ఎస్ 13(2) పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం విఫలమైతే నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 08.02.2023,
ప్రదేశం: తెలంగాణ.
సం/- అధీకృత అధికారి
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
డిమాండ్ నోటీసు
రిజిస్టర్డ్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదా పేట, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinance.com
రీజినల్ ఆఫీస్: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/ఎ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్బిఐ బ్యాంక్ ఎదురు, మెయిన్ రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారుల మీ స్థిరాస్తులను తాకట్టుపెట్టుట ద్వారా హెచ్హెచ్ఎఫ్ఎల్ నుండి గృహ రుణాలు/ఆస్తి సదుపాయంపై రుణం పొందారు. వాటిని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు.మీ రుణాలు నాన్ పెర్ఫామింగ్ అసెట్స్గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 అమలులోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేసింది. చివరిగా తెలిసిన చిరునామాలకు బకాయిల రికవరీ కోసం నోటీసులు పంపబడినవి అయితే అవి తిరిగి ఇవ్వబడలేదు. అందులో ఉన్న సమాచారం ఏమంటే మీపై కంటెంట్ రూపేనా ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే సెక్షన్ 13 (2) ప్రకారం మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ఇక్కడ ప్రచురించబడుచున్నది.
రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయి మొత్తం, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరలు ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి.

క్ర.సం	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారులు యొక్క పేర్లు/ఎల్ఎఎన్/లోన్ మొత్తం/శాఖ	ఎన్పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	1. శ్రీ. మణికుమార్ కదిమి, 2. శ్రీమతి. దివ్య కదిమి, ఎల్ఎఎన్ నెం.AP/VWD/BENZ/A000000114 & AP/VWD/VJDA/A000000218, రూ.20,00,000/- +రూ.3,00,000/-= మొత్తం రూ.23,00,000/- (ఇరవై మూడు లక్షల రూపాయలు మాత్రమే) ఇరువురి నివాసం: డో.నెం.2/39, గుంటకొండూరు, గుడివాడ, ఆంధ్రప్రదేశ్-521323.	31-12-2022	25.01.2023 రూ॥ 24,37,681/- (ఇరవై నాలుగు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల ఎనభై ఒక రూపాయలు మాత్రమే) 23.01.2023 నాటికి దానిపై వడ్డీ తో సహా.
	వడ్డీ సృష్టించబడిన దానికి సంబంధించి సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: కృష్ణాజిల్లా, గుడివాడ మున్సిపాలిటీ, వార్డు నం.5, ఆర్.ఎస్.నం.62/4, 62/7, డో.నం.5/25 వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణం 146.67 చ.గజాలు. లేదా 122.63 మీటర్లు. కృష్ణాజిల్లా, ఎస్ఆర్ఓ గుడివాడ పరిధిలో ఉన్న ప్లాట్ నం.46 హద్దులు: తూర్పు: ప్లాట్ నం.53, దక్షిణం: కుర్చేటి నాగలక్ష్మి ప్లాట్నం.47, పడమర: 24.0 వెడల్పు బజార్, ఉత్తరం: ప్లాట్ నం.45.		
2	1. శ్రీమతి. రమణమ్మ రజన, 2. శ్రీ. పాపారావు పోతుల, ఎల్ఎఎన్ నెం.AP/VWD/NRST/A000000005 & AP/VWD/BENZ/A000000615, రూ.30,00,000/- +రూ.2,16,000/-= మొత్తం రూ.32,16,000/- (ముప్పై రెండు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే) ఇరువురి నివాసం: డో.నెం.9-72, పద్మశాలి వీధి, రామాలయం వద్ద, తాడేపల్లి, గుంటూరు, ఏపి-522501.	31-12-2022	25.01.2023 రూ॥28,77,052/- (ఇరవై ఎనిమిది లక్షల డెభై ఏడు వేల యాభై రెండు రూపాయలు మాత్రమే) 23.01.2023 నాటికి దానిపై వడ్డీ తో సహా.
	వడ్డీ సృష్టించబడిన దానికి సంబంధించి సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ మంగళగిరి పరిధిలోని తాడేపల్లి మండలం, తాడేపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ లో ఉన్న డో.నం.210, డో.సం.9-72 లో ఎఆర్ సి సి రూఫ్ భవనం నిర్మాణ పరిధి 183.5 చ.గజాలు. లేదా 153.42 చ.మీటర్లు. కలిగి ఉన్న 2 అంశములు ఉన్న హద్దులు: షెడ్యూల్: అంశం నం.1: 151.2 చ.గజాలు. తూర్పు: జన్జం చలపతిరావు యొక్క ఆస్తి, దక్షిణం: పి. వెంకటరావు మరియు షన్ముఖ జమున యొక్క ఆస్తి, పడమర: వి. మహేశ్వరరెడ్డి యొక్క ఆస్తి కొంత మేరకు మరియు 2వ అంశం, ఉత్తరం: జన్జం శ్రీనివాసరావు యొక్క ఆస్తి. షెడ్యూల్: అంశం నం.2: ఉమ్మడి మార్గం కొరకు 32.5 చ.గజాలు. లేదా 27.0 చ.మీటర్లు. తూర్పు: అంశం నం.1-5.0 అడుగులు, దక్షిణం: ఉయ్యూరు మహేశ్వరరెడ్డి కి చెందిన స్థలం-58.0 అడుగులు., పడమర: పంచాయతీ బజార్-5.0 అడుగులు., ఉత్తరం: జన్జం శ్రీనివాసరావు యొక్క ఆస్తి-58.6 అడుగులు.		

పైన పేర్కొన్న రుణగ్రహీతలు యు/ఎస్ 13(2) నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల లోపు బకాయిల చెల్లింపులు చేయాలని సూచించారు. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, యు/ఎస్ 13(2) పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం విఫలమైతే నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 08.02.2023,ప్రదేశం: ఆంధ్రప్రదేశ్.
సం/- అధీకృత అధికారి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

సంపాదకీయం

ఉక్కుపాదం!

బాల్యవివాహాలపై ఉక్కుపాదం మోపుతామంటూ అస్సాం ప్రభుత్వం గత రెండేళ్లలో అలాంటి వివాహం చేసుకున్న వారిని అరెస్టు చేయడం, ఆ కుటుంబాలను రోడ్డునపడేసి, ఆందోళన చేస్తున్న బాధిత మహిళల పట్ల తీవ్ర అణచివేతను ప్రయోగించడం క్షంతవ్యం కాదు. బాల్య వివాహాల సంగతి ఏమో గాని జనబాహుళ్యంపై సర్కారు ఉక్కుపాదం మోపింది. తన కుటుంబ సభ్యుల అరెస్టును జీర్ణించుకోలేని ఓ మహిళ ఆత్మహత్య చేసుకోగా, తను ప్రేమించిన యువకుడితో వివాహం నిలిచిపోయిందని మరో యువతి బలవన్మరణానికి పాల్పడింది.

బాల్య వివాహాలు ఒక సామాజిక రుగ్మత. దానిని పారద్రోలడానికి సరైన మార్గంలో వెళ్లాలి. ప్రపంచవ్యాప్తంగా 65 కోట్ల మంది బాల్య వివాహ బాధిత యువతులున్నారు. వారిలో మూడోవంతు 15 ఏళ్లలోపు వివాహమైన వారే. ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం మనదేశంలో 15 లక్షల మంది బాలికలకు 18 ఏళ్లలోపే వివాహం జరుగుతోంది. 2019-21 సంవత్సరానికి సంబంధించి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం మనదేశంలోని 20 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న వివాహిత మహిళల్లో 23.3 శాతం మందికి 18 ఏళ్లలోపే పెళ్లయింది. బాల్య వివాహాలు 2005-06లో 47.4 శాతం ఉంటే, 2015-16 నాటికి 26.8 శాతానికి తగ్గాయి. 2020-21 నాటికి మరో 3.5 శాతం తగ్గి 23.3 శాతానికి చేరుకుందని అదే సర్వే చెబుతోంది. అతి తక్కువగా 18 ఏళ్లలోపు బాలికలు వివాహం చేసుకున్న రాష్ట్రం కేరళ. తీవ్ర పేదరికం, సామాజిక వెనుకబాటుతనం, విద్య, సామాజికార్థిక రంగాల్లోనూ వెనుకబాటు, లింగ వివక్ష, ఆరోగ్యం, చట్టాల పట్ల అవగాహన లేకపోవడం తదితర కారణాల వల్లే నేటికీ బాల్య వివాహాలు కొనసాగుతున్నాయని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి. ఆ సమస్యల్ని పరిష్కరించకుండా కేంద్రం, వివిధ రాష్ట్రాల్లోని బిజెపి ప్రభుత్వాలు అసహనాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విభజన తీసుకొచ్చేందుకు నానా ప్రయత్నాలు చేస్తున్నాయి. మైనారిటీలపై ఏదో ఒక రూపంలో సంఘపరివార్ విద్వేష విషాన్ని చిమ్ముతోంది. అందులో భాగమే హేమంత్ బిశ్వశర్మ తీసుకున్న బాల్యవివాహాలపై స్పెషల్ డ్రైవ్. 18 ఏళ్లలోపు బాలికలను వివాహం చేసుకున్న వారందరిపై బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, 14 ఏళ్లలోపు వయసున్న వారిని పెళ్లి చేసుకున్న వారిపై లైంగిక నేరాల నుంచి చిన్నారులను రక్షించే (పోక్సో) కింద నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని అస్సాం ప్రభుత్వం జనవరి 23న నిర్ణయించింది. ఆ డ్రైవ్‌ను ఈ నెలలో ప్రారంభించి, ఇప్పటివరకూ 4,074 మందిపై కేసులు నమోదు చేసి, 2,500 మందిని అరెస్టు చేశారు. గత ఏడేళ్లుగా అస్సాంలో అధికారంలో ఉన్న కాషాయ సర్కారు ఇన్నాళ్లూ కళ్లుమూసుకుని ఇప్పుడు హడావిడి చేయడం వెనుక కారణాలేమిటి? అనే ప్రశ్నకు వారి నుండి సమాధానమే లేదు.

అస్సాం అంతటా ఆందోళన నెలకొంది. ముఖ్యంగా ముస్లిములు, గిరిజనులు అధికంగా ఉన్న మూడు జిల్లాల్లో పోలీస్ స్టేషన్ల వద్ద బాధిత కుటుంబాల మహిళలు ఆందోళన చేశారు. వారు తమ పిల్లలతోపాటు స్టేషన్ల వద్దకు వచ్చి తమ భర్తలను, తండ్రులను విడిచిపెట్టాలని, లేకపోతే తమకు జీవించే మార్గం లేదని కంటతడిపెట్టుకున్నారు. ఆందోళన చేస్తున్న వారి సమస్యను పరిష్కరించవలసిన సర్కారు... వారిపై కర్కశంగా లాఠీఛార్జి చేసి, అణచివేసే ప్రయత్నం చేసింది. రాష్ట్రంలో 6.2 లక్షల మంది గర్భిణిలలో 17 శాతం మంది 18 ఏళ్లలోపు వారే ఉన్నారు. వీరంతా రహదారులపై చేస్తున్న ఆందోళనలు చూపరులను కంటతడిపెట్టిస్తున్నాయి. ఈ రుగ్మతను రూపుమాపడానికి అభివృద్ధి ఫలాలు సాధారణ ప్రజలకు చేరడమే మార్గం. కార్పొరేట్లకు కాసులన్నీ కట్టబెడుతూ సామాన్యులల్లో అజ్ఞానాన్ని రేకెత్తించి, ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్న కాషాయ ప్రభుత్వాలు ప్రజల్లో చీలిక కోసం సిఎఎ నుంచి నేటి బాల్య వివాహాల వరకూ తురుపుముక్కలుగా వాడుకుంటున్నాయి. ఇప్పటికైనా అరెస్టులను ఆపి, పార్టీలు, మహిళా, స్వచ్ఛంద సంస్థలతో చర్చించి సరైన చర్యలు తీసుకోవాలి. కేరళలో వామపక్ష ప్రభుత్వాలు అభివృద్ధి ఫలాలను సామాన్యులకు అందిస్తూ ప్రజల్లో విద్య, వైద్యంపై సంపూర్ణ అవగాహన కల్పించడంతో, అక్కడ బాల్యవివాహాల ఊసేలేదు. ఇతర రాష్ట్రాల్లోని విద్యాభివృద్ధి, సామాజిక పురోభివృద్ధి గల ప్రాంతాల్లో, జిల్లాల్లోనూ అదే పరిస్థితిని గమనించవచ్చు. కనుక అలాంటి మార్గం అనుసరించడమే ఈ జాడ్యానికి విరుగుడు.

మహనీయుల మాట

పురాణాలకు అనుగుణంగా
ఆధునిక వ్యవస్థ వుండాలనుకోవడం తప్పు.
- గోపాల్ గణేష్ ఆగర్‌కర్,
సంఘ సంస్కర్త, విద్యావేత్త.

అదానీ కంపెనీకి అనంతపురం రైతుల భూములు

విశ్లేషణ

వి. రాంభూపాల్

గుజరాత్‌కు చెందిన గౌతమ్ అదానీ అనంతపురం జిల్లా ఆధునిక భూస్వామి కాబోతున్నారు. 'అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్' పేరుతో అనంతపురం జిల్లాలో 18 వేల ఎకరాలు, సత్యసాయి జిల్లాలో మరో 25 వేల ఎకరాలు (ఉమ్మడి అనంతపురం జిల్లాలో) గుర్తించారు. మొత్తం మీద 48 వేల ఎకరాల భూమిని రైతుల నుండి లీజు పద్ధతిలో తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఆర్ఇడిసిఎపి (నెడ్ కాప్) ద్వారా అదానీ కంపెనీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తుంది. సోలార్ ఎనర్జీ రాజధానిగా అనంతపురం జిల్లా మారబోతున్నదని అధికార పార్టీ నేతలు ఊదరగొట్టారు. ఎలాగూ పంటలు పండడంలేదు కదా. లీజుకు ఇస్తే సంవత్సరానికి కొంత ఆదాయమైనా గ్యారంటీగా వస్తుందని రైతులు సిద్ధమయ్యారు. గౌతమ్ అదానీ అసలు రూపాన్ని అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ బయటపెట్టడం, ఎల్ఐసితో పాటు అనేక బ్యాంకుల్లో ఆయన తీసుకున్న రుణాల సమస్య, అదానీ కంపెనీల షేర్ల పతనం, చివరకు అదానీ గ్రూపుకు అప్పులు ఇవ్వడానికి ఆర్థిక సంస్థలు నిరాకరించడం జిల్లా రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. అదానీ సోలార్‌కు భూములు ఇస్తే తమకు ఇస్తామన్న లీజు ఖచ్చితంగా అందుతుందా? ఎవరు ఇందుకు గ్యారంటీ? అని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

అదానీ గ్రీన్ ఎనర్జీ కోసం 48 వేల ఎకరాల భూమి

అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం కోసం అనంతపురం జిల్లాలోని హీరేహాళ్ మండలంలో ఆరు గ్రామాలకు చెందిన 6,660.08 ఎకరాలు, కణేకల్లు మండలంలో మూడు గ్రామాలకు చెందిన 2,711.37 ఎకరాలు, బొమ్మనహాళ్ మండలంలో మూడు గ్రామాలకు చెందిన 1,343.33 ఎకరాలు, రాయదుర్గం మండలంలో ఒక గ్రామానికి చెందిన 1,117.03 ఎకరాలు మొత్తం 11,831.81 ఎకరాల భూమిని సేకరిస్తున్నారు. మరో మూడు వేల ఎకరాల కోసం సర్వేలు చేస్తున్నారు. అంకెలు మాత్రమే చూస్తే నాలుగు మండలాల్లోని 13 గ్రామాల్లో ఈ భూమిని సేకరిస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే మొత్తం 15 వేల ఎకరాల భూమి ఒకే చోట కలిసే జంక్షన్‌లో ఈ సోలార్ ప్లాంట్ పెడుతున్నారు. గతంలో జిల్లాలో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్లాంట్ కంపెనీలన్నీ ప్రభుత్వ సహాయంతో రైతుల నుండి భూమిని కొని ఉత్పత్తి ప్రారంభించాయి. అయితే ప్రస్తుతం అదానీ కంపెనీ మాత్రం లీజు (గుత్త) పద్ధతిలో రైతుల నుండి భూమిని సేకరిస్తున్నది. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం 'భూ సమీకరణ ఏజెన్సీ న్యూ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఎ.పి లిమిటెడ్' ద్వారా చేయిస్తుంది. ఈ 13 గ్రామాల్లో గత నాలుగైదు నెలల క్రితం రాయదుర్గం ఎంఎల్‌ఏ, ఎపిఐఐసి ఛైర్మన్, తహసీల్దార్, అదానీ కంపెనీ ప్రతినిధుల కలిపి సభలు జరిపారు. రైతులు కంపెనీతో 30 సంవత్సరాల లీజు ఒప్పందం చేసుకోవాలి. సంవత్సరానికి ఎకరాకు రూ.30 వేలు, ప్రతి మూడు సంవత్సరాలకు 5 నుండి 8 శాతం లీజు మొత్తం పెంచుతారని, ఈ మొత్తాన్ని ప్రతి సంవత్సరం అదానీ కంపెనీ నేరుగా రైతు అకౌంట్లకు జమ చేస్తుందని అధికారులు చెప్పినట్లు రైతులు చెబుతున్నారు. ఎవరైనా భూమి అమ్ముకోవలసి వస్తే అమ్ముకోవచ్చునని...అయితే ఆ కొన్న వ్యక్తి కూడా తమకే లీజుకు ఇవ్వాల్సి వుంటుందని కంపెనీ ప్రతినిధులు చెప్పినట్లు అధికారులు చెబుతున్నారు.

అదానీ ఎనర్జీ కోసం ప్రస్తుతానికి 2,306 మంది రైతుల నుండి 11,831 ఎకరాల భూమి సేకరించారు. ఇందులో అసైన్డ్ భూమి 1457.14 ఎకరాలు, ప్రభుత్వ భూమి 557.52 ఎకరాలు, ప్రైవేట్ భూములు 9,817.18 ఎకరాలు. భూములు లీజుకు ఇవ్వడంలో అందరికంటే ముందుభాగాన వున్న వారు ధనిక రైతులు. ఉదా: హీరేహాళ్ మండలం ఒక్క మురడి గ్రామంలోనే 1406 ఎకరాల భూమిని సేకరిస్తున్నారు. అందులో ఆనందరెడ్డి అనే ధనిక రైతు కుటుంబానికి చెందిన భూమి 95 ఎకరాలు. అలాగే ఉంతకల్లు గ్రామానికి చెందిన ప్రస్తుత ఎపిఐఐసి ఛైర్మన్, రాయదుర్గం మాజీ ఎంఎల్‌ఏ మెట్టు గోవిందరెడ్డి కుటుంబానికి చెందిన సుమారు వంద ఎకరాలకు పైగా భూములు వున్నాయి.

భూములు ఇవ్వడానికి రైతులు ఎందుకు సిద్ధమయ్యారు?

జిల్లాలో గత రెండు దశాబ్దాలుగా వ్యవసాయం క్రమంగా క్షీణిస్తూ వస్తుంది. రాష్ట్రంలోనే అత్యధిక సాగయ్యే వేరుశనగ పంటసాగు గణనీయంగా తగ్గిపోయింది. వర్షాలు సకాలంలో రాకపోవడం, వ్యవసాయంలో వచ్చిన మార్పుల వల్ల నగదు వుంటేనే వ్యవసాయం చేసే పరిస్థితి ఏర్పడడం, విత్తనాలు, ఎరువుల ధరలు భారీగా పెరుగుతుండడం, పండించిన పంటలు గిట్టుబాటు కాకపోవడం రైతులను తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనుచేశాయి. వీటి నుండి ఆదుకోవలసిన ప్రభుత్వాలు వారి రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా అరకొర పంట నష్టపరిహారం ఇవ్వడంతో సరిపెడుతున్నారు. తాము ఎలాగూ వ్యవసాయం చేసి బాగుపడేది లేదని పేద రైతులు, పట్టణాల్లో వుండి గ్రామాల్లో పంటలు పెట్టి వ్యవసాయం చేయడం కష్టమని ధనిక రైతులు భావిస్తున్నారు. భూముల మీద ధనిక రైతాంగం పట్టు కొనసాగిస్తూనే ఆదాయం వచ్చే వనరుగా లీజు పద్ధతి వారికి తోడ్పడుతుంది. అందుకే అదానీ కంపెనీలకు భూములను లీజుకు ఇవ్వడంలో ధనిక రైతాంగం ముందు భాగాన వుంది. పేద, మధ్యతరగతి రైతాంగం ప్రభుత్వాలపై విశ్వాసాన్ని కోల్పోయి లీజుకు అంగీకరిస్తున్నారు. అనంతపురం జిల్లాలోని వాతావరణ పరిస్థితులు కూడా ఇందుకు అదనంగా తోడయ్యాయి. వేసవి కాలం మార్చి నుండి మే నెల వరకూ గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీలు. కనిష్టం 28 నుండి 33 డిగ్రీలు. జూన్ నుండి సెప్టెంబర్ వరకూ గరిష్టం 35 నుండి 40 డిగ్రీలు. కనిష్టం 24 నుండి 28 వరకూ. నవంబర్ నుండి జనవరి వరకూ గరిష్టం 25 నుండి 28 వరకూ. కనిష్టం 14 నుండి 20 డిగ్రీల ఉష్ణోగ్రత వుంటుంది. అనంతపురం జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలో అత్యధిక మండలాల్లో సంవత్సరంలో తొమ్మిది నెలలు 35 డిగ్రీలకు మించిన ఉష్ణోగ్రత వుంటుంది. వర్షాలు లేకపోవడంతో భూమి వేడి కూడా ఎక్కువగా వుంటుంది. అందువల్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఇక్కడ ఎక్కువ అవకాశాలు వున్నాయి. పంటలు పండకపోవడానికి ఈ వాతావరణ పరిస్థితులు కూడా కారణం. ఈ అంశాలన్నీ కలిసి అదానీ లాంటి కంపెనీలకు చౌకగా, ఏ ప్రతిఘటన లేకుండా భూములు ఇచ్చే పరిస్థితిని సృష్టించాయి.

భూములు లీజుకు ఇవ్వడం ద్వారా పావగడ ప్రాంతంలో వచ్చిన మార్పులను అనేక సంస్థలు, వ్యక్తులు పరిశోధించి నివేదికలు ప్రకటించారు. ఈ పద్ధతి వల్ల ఒకవైపు భూస్వాములు, ధనిక రైతులు బాగా లాభపడ్డారు. తమ పొలాలపై పట్టు కొనసాగిస్తూనే బీడు పెట్టిన భూముల నుండి ప్రతి సంవత్సరం నికరమైన ఆదాయం పొందడమే కాక, సోలార్ వ్యాపారంలో వాటాదారులుగా మారారు. మరోవైపు కొండలు, గుట్టలు, బీడు భూముల్లో సంచరిస్తున్న తోడేళ్లు పూర్తిగా కనుమరుగయ్యాయి. పశువులకు గడ్డి, నీళ్లు కరువై కబేళాలకు తరలించారు. వ్యవసాయ కూలీలు ముఖ్యంగా మహిళలు పనులు కోల్పోయారు. వలసలు పెరిగాయనేది ఈ నివేదికల సారాంశం. వీటిని ఏ మాత్రం పరిగణలోకి తీసుకోకుండా ఆంధ్ర రాష్ట్రంలో అదానీ కంపెనీలకు భూములు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధమైంది.

కర్ణాటక అనుభవం ఏమిటి?

కర్ణాటక రాష్ట్రంలో బాగా వెనుకబడిన పావగడ తాలుకా తిరుమణి పంచాయితీ లోని ఐదు గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల నుండి 2,050 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం 13,000 ఎకరాల భూమిని కర్ణాటక సోలార్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా సేకరించారు. ఇది భారతదేశంలోనే అతి పెద్ద సోలార్ పార్క్‌లలో ఒకటైన 'శక్తి స్థల' లేదా 'పవర్ ప్లేస్' పేరుతో 2018లో ప్రారంభించారు. 2013 భూసేకరణ చట్టాన్ని, పర్యావరణ అనుమతులు లేదా పబ్లిక్ విచారణలు ఏవీ పాటించకుండా నేరుగా ఈ భూమిని సేకరించారు. రైతుల నుండి 28 సంవత్సరాల లీజుకు తీసుకున్నారు.

మొదటి ఐదు సంవత్సరాలకు 5 శాతం పెంపుదల ఆ తర్వాత ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ పెంపుదల జరుగుతుంది. భూములు లీజుకు ఇవ్వడం ద్వారా పావగడ ప్రాంతంలో వచ్చిన మార్పులను అనేక సంస్థలు, వ్యక్తులు పరిశోధించి నివేదికలు ప్రకటించారు. ఈ పద్ధతి వల్ల ఒకవైపు భూస్వాములు, ధనిక రైతులు బాగా లాభపడ్డారు. తమ పొలాలపై పట్టు కొనసాగిస్తూనే బీడు పెట్టిన భూముల నుండి ప్రతి సంవత్సరం నికరమైన ఆదాయం పొందడమే కాక, సోలార్ వ్యాపారంలో వాటాదారులుగా మారారు. మరోవైపు కొండలు, గుట్టలు, బీడు భూముల్లో సంచరిస్తున్న తోడేళ్లు పూర్తిగా కనుమరుగయ్యాయి. పశువులకు గడ్డి, నీళ్లు కరువై కబేళాలకు తరలించారు. వ్యవసాయ కూలీలు ముఖ్యంగా మహిళలు పనులు కోల్పోయారు. వలసలు పెరిగాయనేది ఈ నివేదికల సారాంశం. వీటిని ఏ మాత్రం పరిగణలోకి తీసుకోకుండా ఆంధ్ర రాష్ట్రంలో అదానీ కంపెనీలకు భూములు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధమైంది.

లక్షల ఎకరాలు సోలార్ కంపెనీల పరం

గత ఎనిమిది సంవత్సరాల్లో రాయలసీమ జిల్లాల్లో లక్షల ఎకరాల భూమి సోలార్ కంపెనీల చేతుల్లోకి వెళ్లింది. ప్రైవేట్ సోలార్ కంపెనీలు కలిసి ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎపిఎస్‌పిసిఎల్) ద్వారా రాయలసీమ వ్యాప్తంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. 'అనంతపురం అల్ట్రా మెగా సోలార్ ప్రాజెక్టు' 1500 మెగావాట్లు, 'కర్నూలు అల్ట్రా మెగా సోలార్ ప్రాజెక్టు' 1000 మెగావాట్లు, 'కడప అల్ట్రా మెగా సోలార్ ప్రాజెక్టు' 1000 మెగావాట్ల ఉత్పత్తి కోసం మొదట్లో 47 వేల ఎకరాల భూమిని సేకరించారు. తర్వాత దాన్ని విస్తరిస్తూ పోతున్నారు. సత్యసాయి జిల్లాలో ఎన్.పి కుంట మండలంలో 1500 మెగావాట్ల ఉత్పత్తి కోసం 8 వేల ఎకరాల భూమిని రైతుల నుండి నామమాత్రపు పరిహారం చెల్లించి తీసుకున్నారు. ఇదే జిల్లాలో చిన్న, మధ్యతరహా ప్రైవేట్ సోలార్ కంపెనీలు సుమారు 72 వేల ఎకరాల భూమిని సేకరించాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ కోసం అనంతపురం జిల్లాలో 18 వేల ఎకరాలు, సత్యసాయి జిల్లాలో 25 వేల ఎకరాలు, ఇది కాకుండా అనంతపురం జిల్లా లోని కంబదూరు మండలంలో ఆరు గ్రామాల నుండి రాళ్ల అనంతపురం సోలార్ ప్లాంట్ కోసం 45,085 ఎకరాలు, సత్యసాయి జిల్లా కదిరి సోలార్ ప్లాంట్ కోసం తలుపుల మండలంలో ఏడు గ్రామాలకు చెందిన 61,941 ఎకరాలు, ఓడిసి సోలార్ ప్లాంట్ కోసం ఓబుళదేవచెరువు మండలంలోని 14 గ్రామాలకు చెందిన 64,343 ఎకరాల భూమిని సేకరిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో చట్ట ప్రకారం భూమిని సేకరించడం పెట్టుబడిదారులకు ఇబ్బంది కాబట్టి లీజు పద్ధతి ద్వారా రైతులను మభ్యపెట్టి చట్టాలను తుంగలో తొక్కి వేల ఎకరాల భూములు సేకరిస్తున్నారు. ఇందుకు భూస్వామ్య, ధనిక వర్గాల మద్దతు, పాలక వర్గ పార్టీల నేతల అండ పుష్కలంగా వుండడం, రైతుల దీన పరిస్థితులు అదానీ లాంటి ప్రైవేట్ కంపెనీలకు కలిసి వస్తున్నాయి.

అదానీ వ్యవహారంతో ఆందోళన

అదానీ కంపెనీ డొల్లతనం గురించి ప్రపంచవ్యాప్త చర్చ జరుగుతుండడంతో అదానీ గ్రీన్ ఎనర్జీ కోసం భూములు ఇవ్వడానికి సిద్ధమైన రైతుల్లో ఆందోళన మొదలైంది. ఎల్ఐసి, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల్లో అక్రమాలకు పాల్పడిన అదానీ తమకు మాత్రం లీజు మొత్తం ఇస్తాడా? ఇవ్వకపోతే పరిస్థితి ఏమిటి? అసలు ఒప్పంద పత్రాల్లో ఏముంది? అని అధికారులను, ప్రజాప్రతినిధులను రైతులు ప్రశ్నిస్తున్నారు. 'డబ్బు చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకోకుండా కంపెనీలకు రైతులను బలిపెట్టే విధానం మాకొద్దం'టున్నారు. మొన్నటి వరకు భూముల సేకరణ కోసం గ్రామాల వెంట తిరిగిన అధికారులు, అధికారపార్టీ నాయకులు ఇప్పుడు మొహం చాటేస్తున్నారు.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు /

నిఘా ఒక సాకు...!

అంతర్జాతీయం

ఎం. కోటేశ్వరరావు

తమ మీద నిఘా కోసం చైనా పంపిన పెద్ద బెలూన్ను కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. ఈ ఉదంతాన్ని సాకుగా చూపుతూ నిరసనగా ఫిబ్రవరి ఆరున జరపాల్సిన చైనా సందర్శనను వాయిదా వేసుకున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ ప్రకటించాడు. ఈ సందర్భంగా అమెరికాలో పెద్ద డ్రామా నడిచింది. దాన్నొక పెద్ద ఉదంతంగా అమెరికా, ప్రపంచం ముందు ఉంచేందుకు నానా హడావుడి చేసి, ముందుగా ప్రచారదాడికి పాల్పడ్డారు. వాతావరణాన్ని విశ్లేషించేందుకు తాము పంపిన బెలూన్ గాలి తీవ్రత కారణంగా అదుపు తప్పి అమెరికా గగనతలం లోకి ప్రవేశించింది తప్ప కావాలని పంపిందో మరొకటో కాదని, దాన్ని కూల్చివేసి అమెరికా అతిగా స్పందించిందని చైనా విమర్శించింది. అది వాతావరణం కోసం కాదు తమ మీద నిఘా కోసమే పంపినందున కూల్చివేసినట్లు అమెరికా చెబుతోంది. ఏది నిజమో కాదో తరువాత ఎప్పుడో వెల్లడి అవుతుంది. నిజానికి ఈ ఉదంతం అమెరికా-చైనా మధ్య ఇప్పటికే ఉన్న వివాదాల పుస్తకంలో మరొక అధ్యాయానికి నాంది పలికింది.

ఇతర దేశాలపై నిఘా అంకానికి తెరతీసింది, ప్రపంచానికి నేర్పింది అమెరికానే. నూటికి నూరు శాతం ఖ్యాతి దానికే దక్కాలి. దొంగ కళ్ల బెలూన్లను, విమానాలను పంపి వాటిని, ఎగిరే పళ్లాలు, గ్రహాంతర వాసులుగా ప్రపంచాన్ని నమ్మించటమే కాదు, పలు సినిమాలు తీసి జనం మీదకు వదిలింది కూడా అమెరికన్లే అన్నది దాచేస్తే దాగదు. పిల్లలు ఆడుకొనే బంతిని కూడా గగన తలం నుంచి స్పష్టమైన ఫొటోలను తీయగల ఉపగ్రహాలను నేడు అనేక దేశాలు తిప్పుతున్నది తెలిసిందే. అరుణాచల్ ప్రదేశ్ లోని మన ప్రాంతంలో చైనా గ్రామాలను నిర్మిస్తున్నదంటూ అమెరికా పంపిన చిత్రాల సంగతి తెలిసిందే. ఆ గ్రామాలను తమ ప్రాంతంలోనే చైనా నిర్మించినప్పటికీ వక్రీకరించి మనలను ఎగదోసేందుకు అమెరికా చూసింది. దేశాల మధ్య పరస్పరం విశ్వాస లేమి, ఆధిపత్యం కోసం ఎత్తులకు పైఎత్తులు వేస్తున్న స్థితిలో బెలూన్లతో సహా రకరకాల నిఘా అన్నది బహిరంగ రహస్యం. రెండవ ప్రపంచ పోరు తరువాత అనేక దేశాల మీదకు అమెరికన్లు బెలూన్లు వదిలారు. వాతావరణం కోసం వదిలినవి కూడా వాటిలో కొన్ని ఉండవచ్చు. దేన్ని ఎందుకోసం వదిలిందీ ఇదమిద్ధంగా చెప్పలేము.

ప్రపంచాన్ని తప్పుదారి పట్టించటంలో అమెరికాను మించింది లేదు. ఇరాక్‌లో లేని మారణాయుధాల గుట్టల గురించి ప్రచారం చేసి దాని మీద దాడికి దిగి అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌ను హతమార్చింది. తరువాత ఎలాంటి మారణాయుధాలు లేవని ప్రకటించింది. తానే సృష్టించిన తాలిబాన్లనే మతోన్మాదులు ఏకుమేకుగా మారటం, తమ మీదకే ఎదురు తిరిగిందీ మన కళ్ల ముందే జరిగింది. అంతకు ముందు ఆఫ్ఘనిస్తాన్ విముక్తి వీరులుగా చిత్రించిందీ, ఆయుధాలు ఇచ్చిందీ, తరువాత ఉగ్రవాదులని ప్రచారం చేసి అణచివేసే పేరుతో రెండు దశాబ్దాల పాటు అక్కడ తిష్టవేసి, చివరికి వారితోనే రాజీ చేసుకొని పారిపోయింది అమెరికా అన్నది తెలిసిందే. అందువలన అమెరికా నందంటే నంది పందంటే పంది అని నమ్మాల్సిన పని లేదు. ప్రతి దేశమూ తన జాగ్రత్తలను తాను తీసుకుంటున్నది.

వాతావరణం గురించి పరిశోధించేందుకు పంపిన యు-2 అనే తమ విమానం టర్కీలో కనిపించకుండా పోయిందని పైలట్ మరణించినట్లు 1960లో అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ ప్రకటించాడు. అందరూ నిజమే అని నమ్మారు. కానీ కొద్ది రోజుల తరువాత సదరు విమాన పైలట్ ఫ్రాన్సిస్ గారీ పవర్స్ తమ వద్ద ప్రాణాలతో ఉన్నాడని నాటి సోవియట్ నేత కృశ్చేవ్ ప్రకటించి అమెరికా గాలితీశాడు. ఆ నిఘా విమానాన్ని ఆ ఏడాది మే ఒకటవ తేదీన సోవియట్ క్షిపణులు కూల్చి వేశాయి, పైలట్ బతికాడు. దాన్ని పంపింది నిజమే అని తరువాత ఐసెన్ హోవర్ అంగీకరించినా కనీసం విచారం కూడా ప్రకటించలేదు. తరువాత రెండు దేశాల మధ్య విభేదాలు మరింత ముదిరాయి. ఇక్కడ ఒక ఆసక్తికర అంశం గురించి చూడాలి. అనేక రంగాల్లో ముందున్న అమెరికా తన దగ్గర ఎంత ప్రమాదకర అస్త్రం ఉందో ప్రపంచాన్ని బెదిరించేందుకు అవసరం లేకున్నా జపాన్‌పై అణుబాంబు వేసింది. దాన్ని సమర్థించుకొనేందుకు తమ పెరల్ హార్బర్ మీద దాడి జరిపిందనే కట్టుకథను ప్రచారం చేసింది. నిజానికి ఆ బాంబును చూపి సోవియట్ మీద పైచేయి తమదే అని ప్రదర్శించుకొనే ఎత్తుగడ కూడా ఉంది.

2001లో దక్షిణ చైనా సముద్రం మీద నిఘా కోసం వచ్చిన అమెరికా విమానాన్ని చైనా విమానాలు వెంటాడి, తమ స్థావరంలో దిగేట్లు చేశాయి. చైనా సత్తాను తక్కువ అంచనా వేసిన ఆ విమాన సిబ్బంది, దాన్ని నడిపించిన విభాగానికి ఆ ఉదంతం పెద్ద ఎదురుదెబ్బ. మనం చైనా గుట్టు తెలుసుకోవటం సంగతి అటుంచి విమానాన్ని దారి మళ్లించకుండా, పేల్చివేయకుండా వారి స్థావరానికి పంపి తమ ఆధునిక నిఘా సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకు సమర్పించుకున్నామని అమెరికన్లు లోలోపల కుమిలిపోయారు.

ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు.

ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు.

సూది కోసం సోదికి పోతే పాత గుట్టులన్నీ బయటపడినట్లుగా బెలూన్ ఉదంతం మీద అమెరికా చేసిన రచ్చ ఒక విధంగా దానికే ఎదురుతన్నింది. డోనాల్డ్ ట్రంప్ హయాంలో కూడా అమెరికా గగన తలం మీద చైనా బెలూన్లు కనిపించినా కూల్చివేత వంటి పనులకు పాల్పడలేదని వెల్లడైంది. అప్పుడెందుకు ఉపేక్షించారు, ఇప్పుడెందుకు రచ్చ చేసి కూల్చివేశారు అంటే అంతర్గత రాజకీయాల ప్రభావంతో పాటు చైనాతో వైరాన్ని కొనసాగించేందుకు ఒక సాకుగా దీన్ని తీసుకున్నట్లుగా కనిపిస్తోంది.

చైనా పంపిన బెలూన్ దారి తప్పి వచ్చింది కాదని, వారి నియంత్రణ మేరకు అమెరికా మీద తిరిగిందని అంటున్నారు. అదేగనుక నిజమైతే, దానిలో నిఘా పరికరాలే ఉండి ఉంటే అమెరికాలో రచ్చ మొదలు కాగానే చైనా వారే దాన్ని పేల్చి ఆధారాలు దొరకకుండా చేసి ఉండేవారు కదా? లేదూ నిజంగానే చైనా నిఘా పరికరాలను అమర్చిందని అనుకున్నా అలాంటి పని చేస్తున్నది చైనా ఒక్కటే కాదు కదా. అమెరికా సిఐఏ వద్ద కాంట్రాక్టరుగా పని చేసి దాని గుప్త పత్రాలను భారీ సంఖ్యలో ఎడ్వర్డ్ స్నోడెన్ వెల్లడి చేసిన వివరాల ప్రకారం నాసా ఇతర సంస్థలు నిరంతం చైనా మీద నిఘా పెడుతున్నాయి. చైనా టెలికమ్యూనికేషన్స్ సంస్థ హువాయిలో అమెరికా చొరబడి చైనా నేతలు, సైనికుల కదలికలు, అణ్వస్త్రాల సమాచారాన్ని తెలుసుకున్నదని స్నోడెన్ పత్రాల్లో ఉన్నది. అందువలన ప్రతి దేశం నిరంతరం తనను కాపాడుకోవటంతో పాటు ఎదుటి వారి బలం, బలహీనతలను పసిగట్టేందుకు నిరంతరం చూస్తూనే ఉంటాయి.

★

నివాళి

అక్షర సేద్యగాడు ఆనందం అయ్యవారు

ప్రకాశం జిల్లాలో కనిగిరి ప్రాంతం చాలా వెనుకబడ్డ ప్రాంతం. కనిగిరికి నలభై ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న అరివేముల అనే చిన్న కుగ్రామంలో లక్ష్మమ్మ, పెద నాగయ్య దంపతులకు 1918లో కొండయ్య (ఆనందం) జన్మించారు. కొండయ్యకు ఎనిమిదేళ్ళప్పుడే తల్లిదండ్రులు కలరా సోకి చనిపోయారు. ఎలాగో బతికి బయటపడ్డ కొండయ్యను మేనమామ సంగటి అంకయ్య చేరతీశాడు. అంకయ్య ఆ రోజుల్లో చిన్న వీధి బడి నడిపేవాడు. అక్కడే కొండయ్య చదువుకుంటున్నాడు. ఇదంతా 1930లో సంగతి. ఆ రోజుల్లో కనిగిరి దుర్గం బాప్టిస్టు చర్చిలో మిషనరీగా ఉన్న బ్రాకు దొర ఒకరోజు అరివేముల వీధి బడిని సందర్శించాడు. క్లాసులో తను అడిగిన ప్రశ్నలకు ఆనందంగా సమాధానం చెప్పిన కొండయ్యను బాగా గమనించి 'ఇక నీపేరు కొండయ్య కాదు ఆనందం' అన్నాడు బ్రాకు దొర. అప్పటి నుండి కొండయ్య కాస్తా ఆనందం అయ్యాడు. నాతో వస్తే కనిగిరిలో చదువు చెప్పిస్తా అన్నాడు. కొండయ్య బ్రాకు దొర వెంట నడిచాడు. కొండయ్య ఎనిమిదవ తరగతి వరకు చదివాడు. ఆ రోజుల్లో అది పెద్ద చదువే. ఓ అనాథగా సాధారణమైన దళిత మాదిగ కులంలో పుట్టిన ఆనందం అరివేముల గ్రామానికి అయ్యవారుగా అవకాశం అందిపుచ్చుకున్నాడు. అరివేముల చుట్టుపక్కల గ్రామాలకు కూడలి లాంటిది. పిల్లల సంఖ్య పెరిగింది. తనకో టీచరు కావాలి. గుడిపాటి పల్లెలో టీచర్ ట్రైనింగ్ చేసిన నవమణిని పెళ్ళి చేసుకున్నాడు. అన్ని రంగాల్లో పిల్లలను తర్ఫీదు చేయాలని తీర్మానించుకున్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. ఆయన కృషి, పట్టుదల ఫలితంగా తన ఆరుగురు సంతానంలో చిన్న కొడుకు ఐ.ఎ.యస్. కాగలిగాడు. ఆ కుగ్రామం నుండి ఒక ఐ.ఎ.యస్. అధికారి వచ్చారంటే అది ఇప్పటి తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకం. 2003 ఫిబ్రవరి 6న ఆనందం అయ్యవారు అనారోగ్యంతో కనిగిరిలో తుది శ్వాస విడిచారు. ఆయన జీవిత చరిత్ర స్కూల్ టీచర్లకు, ఇంకా ఎంతోమందికి స్ఫూర్తిదాయకం.

(అరివేములలో నేడు ఆనందం అయ్యవారు వర్ధంతి సభ)

- కత్తి కళ్యాణ్, సెల్ : 6303847077

కుప్పంలో అక్రమ మైనింగ్

- సిఎస్‌కు చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజకీయ నేతల అండదండలతో చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ జరుగుతోందని, దానిని అడ్డుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. కుప్పం నుంచి తమిళనాడులోని కృష్ణగిరి, వెల్లూరు జిల్లాలకు గ్రానైట్ అక్రమ రవాణా జరుగుతోందని, శాంతిపురం, కుప్పం మండలాల్లో అక్రమంగా తవ్విన గ్రానైట్ రాళ్లను రాత్రి వేళల్లో తరలిస్తున్నారని లేఖలో ప్రస్తావించారు. చిత్తూరు జిల్లాలోని నడిమూర్, ఒఎస్ కొత్తూరు, మొట్ల చేను గ్రామాల మీదుగా తమిళనాడుకు గ్రానైట్ అక్రమ రవాణా నిరాటంకంగా జరుగుతోందని పేర్కొన్నారు. లేఖను ఏపి సిఎస్‌తోపాటు తమిళనాడు సిఎస్‌కు కూడా పంపారు.

డిప్యూటీ సిఎంకు వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ సచివాలయాల్లోని గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ పాలనా బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గ్రామ, వార్డు ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డి జానిపాషా డిమాండ్ చేశారు. ఈ మేరకు విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సిఎం బూడి ముత్యాల నాయుడును కలిసి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పి మనోహర్, ఎస్‌కె మహబూబ్, జి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ఐడిఎఫ్‌సి ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

ముంబయి : ఐడిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్ కొత్తగా ఐడిఎఫ్‌సి క్రిసిల్ ఐబిఎక్స్ గిల్ట్ -2032 ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఇది ఓపెన్ ఎండెడ్ టార్గెట్ మెచ్యూరిటీ ఇండెక్స్ ఫండ్ అని పేర్కొంది. ఈ ఎన్‌ఎఫ్‌ఒను ఫిబ్రవరి 6న తెరిచి.. 14న మూసివేయనున్నట్లు వెల్లడించింది. పెట్టుబడులను లైసెన్స్‌డ్ మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లతో పాటుగా నేరుగా తమ సంస్థ వెబ్‌సైట్ ద్వారా పెట్టవచ్చని తెలిపింది.

వామపక్షాలను గెలిపించండి

- ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించండి
- త్రిపురలో ఎన్నికల బహిరంగ సభల్లో మాణిక్ సర్కార్ పిలుపు

అగర్తల : త్రిపురలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజానుకూల ప్రభుత్వాన్ని పునరుద్ధరించేందుకుగాను వామపక్ష అభ్యర్థులను ఎన్నుకోవాలిందిగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ప్రజలను కోరారు. అంబాసా, సుర్మా కమలాపూర్‌లలో జరిగిన ఎన్నికల సభల్లో ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్ల పాలనలో బిజెపి, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తోందని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ఓటమి అనివార్యమని ఆయన వ్యాఖ్యానించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మోసపుచ్చడం ద్వారా బిజెపి గెలుపొందిందన్నారు. ఈ ఐదేళ్ల బిజెపి పాలనలో 25 మంది సిపిఎం కార్యకర్తలు, నేతలు హత్యకు గురయ్యారని అన్నారు. బిజెపి కిరాయి మూకల చేతిలో వందలాది పార్టీ కార్యాలయాలు దగ్ధమయ్యాయన్నారు. భయాందోళనలతో వేలాదిమంది వామపక్ష కార్యకర్తలు ఇళ్ళు విడిచి వెళ్లిపోయారని అన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య శక్తులకు ఓటు వేయడం ద్వారా రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని, తద్వారా ప్రజానుకూల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు వీలు కల్పించాలని మాణిక్ సర్కార్ కోరారు. రాష్ట్రంలో వామపక్షాలు, కాంగ్రెస్‌ల మధ్య ఏర్పడిన ఎన్నికల అవగాహన చూసి బిజెపి భయపడుతోందని అన్నారు. 'ఫాసిస్ట్ పాలకులను గద్దె దింపేందుకు ప్రధాన ప్రతిపక్షాలు అవగాహన కుదుర్చుకోవడంతో బిజెపి వెన్నులో వణుకు మొదలైందన్నారు.

తీవ్రవాదానికి కొత్త కేంద్రం..సబ్ సహారా

- ఆర్థిక కారణాలే ప్రధాన కారణం
- యుఎన్‌డిపి నివేదిక వెల్లడి

నైరోబి : హింసాత్మక ఇస్లామిక్ తీవ్రవాదానికి కొత్త అంతర్జాతీయ కేంద్రంగా సబ్ సహారా ఆఫ్రికా మారిందని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యుఎన్‌డిపి) తన కొత్త నివేదికలో పేర్కొంది. మతపరమైన కారణాలు కన్నా ప్రధానంగా ఆర్థిక కారణాలే ఇందుకు దోహదపడుతున్నాయని తెలిపింది. 2017లో కూడా ఇదే అంశంపై విడుదల చేసిన నివేదికలో ఇంటర్వ్యూ చేసిన వారి కారణాలు, ప్రేరణలతో పోలిస్తే ప్రస్తుత తీవ్రవాద గ్రూపుల్లో కొత్తగా చేరేవారిలో దాదాపు 92 శాతం మంది మెరుగైన జీవనోపాధుల కోసమే చేరుతున్నారని ఆ నివేదిక పేర్కొంది. మంగళవారం ఈ నివేదికను విడుదల చేశారు. కోవిడ్ మహమ్మారి, అధిక ద్రవ్యోల్బణం, వాతావరణ మార్పుల వల్ల అనేకమంది ఆఫ్రికన్ల జీవితాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని నివేదిక పేర్కొంది. మతపరమైన కారణాలతో తీవ్రవాద గ్రూపుల్లో చేరేవారి సంఖ్య 57 శాతం తగ్గిందని తెలిపింది. 8 ఆఫ్రికన్ దేశాలు - బుర్కినా ఫాసో, కామెరూన్, చాద్, మాలి, నైజర్, నైజీరియా, సోమాలియా, సూడాన్‌ల్లో దాదాపు 2200మందిని ఈ నివేదిక కోసం ఇంటర్వ్యూ చేశారు. వీరిలో వెయ్యి మంది కన్నా ఎక్కువమంది హింసాత్మక తీవ్రవాద గ్రూపుల్లో గతంలో పనిచేసిన మాజీ సభ్యులే. స్వచ్ఛందంగా చేరినవారు, బలవంతంగా రిక్రూట్ చేసుకున్నవారు రెండు రకాల వారు ఇందులో వున్నారని నివేదిక పేర్కొంది. 2017లో మొత్తంగా ఆఫ్రికా దేశాల్లో 4,155 దాడులు జరిగాయి. వీటిల్లో మొత్తంగా18,417మంది మరణించారు. సోమాలియాలో అధిక సంఖ్యలో మృతులు వున్నారు.

గుణదల, రామవరప్పాడులో నిమిషం ఆగనున్న రైళ్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడలోని గుణదల మేరీమాత ఉత్సవాల నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు గుణదల, రామవరప్పాడు రైల్వే స్టేషన్లలో నిమిషం పాటు రైళ్లు ఆగుతాయని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

గుణదల రైల్వే స్టేషన్‌లో నిలిచే రైళ్లు

తిరుపతి-కాకినాడ (17249) ఉదయం 6:33 నుంచి 6.34 గంటల వరకు, కాకినాడ టౌన్-తిరుపతి (17250) సాయంత్రం 18:24 నుంచి 18:25 గంటల వరకు విజయవాడ-కాకినాడ పోర్టు (17257) సాయంత్రం 18:28 నుంచి 18:29 వరకు, కాకినాడ పోర్టు-విజయవాడ (17258) ఉదయం 8:19 నుంచి 8:20 వరకు, విజయవాడ-రాజమండ్రి (07768) మధ్యాహ్నం 3:23 నుంచి 3:24 వరకు, రాజమండ్రి-విజయవాడ (07767) రాత్రి 9:9 నుంచి 9:10 వరకు రైళ్లు నిమిషంపాటు నిలుస్తాయి.

రామవరప్పాడు రైల్వే స్టేషన్‌లో నిలిచే రైళ్లు

మచిలీపట్నం-విజయవాడ (07867) ఉదయం 4:49 నుంచి 04:50 వరకు, విజయవాడ-నరసాపూర్ (07861) రాత్రి 10:29నుంచి10:30వరకు రైళ్లు నిలుస్తాయి.

చైనాతో సంబంధాలకు ప్రాధాన్యత

- ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రధానుల వెల్లడి

కాన్‌బెర్రా : ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ దేశాల ఆర్థిక వ్యవస్థలకు సంబంధించినంత వరకు చైనాకు ప్రాధాన్యత ఇస్తామని ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ ప్రధానులు తెలిపారు. న్యూజీలాండ్ కొత్త ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన క్రిస్ హిప్కిన్స్ తొలి విదేశీ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో సోమవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వారిద్దరూ ప్రధానంగా చైనాతో గల సంబంధాలపై చర్చించారు. ఈ ప్రాంతంలో అత్యంత కీలకమైన వాణిజ్య భాగస్వామిగా మారిన చైనాతో విభేదాలు వున్నా వాటిని పరిష్కరించుకోవాలని తీర్మానించారు. చర్చల అనంతరం ఇరువురూ కలిసి సంయుక్త పత్రికా సమావేశంలో పాల్గొన్నారు.

ప్రధాని మారినంత మాత్రాన దేశ విదేశాంగ విధానం మారిపోదని క్రిస్ హిప్కిన్స్ స్పష్టం చేశారు. దక్షిణ పసిఫిక్ ప్రాంతంలో చైనా వైఖరిపై ఆందోళన చెందుతున్నారా అని ఒక విలేకరి ప్రశ్నించగా, ఆయన సమాధానమిస్తూ, "న్యూజీలాండ్‌కి సంబంధించినంతవరకు చైనా విశ్వసనీయమైన, ప్రాధాన్యత కలిగిన వాణిజ్య భాగస్వామి, అయితే అంత మాత్రాన చైనాతో విభేదించే అంశాలు లేవని అర్థం కాదు, ఎక్కడైనా, ఎప్పుడైనా విభేదించాల్సిన విషయాలు వస్తే కచ్చితంగా మా గొంతు వినిపిస్తాం." అని స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ కూడా దీనిపై స్పందించారు.

చైనాతో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను పునరుద్ధరించడం తమ దేశ జాతీయ ప్రయోజనాలకు ముఖ్యమని వ్యాఖ్యానించారు. చైనాపై తమ వైఖరి చాలా స్పష్టంగా వుందన్నారు. సహకరించాల్సిన చోట సహకరిస్తాం, విభేదించాల్సిన చోట విభేదిస్తామని చెప్పారు.

అటవీ పునరుద్ధరణ ప్రణాళికను ప్రారంభించిన వెనెజులా ప్రభుత్వం

కారకాస్ : వెనెజులాలో అక్రమ మైనింగ్ వలన ప్రభావితమైన రెండు జాతీయ ఉద్యానవనాల్లో బొలీవేరియన్ నేషనల్ ఆర్మ్డ్ ఫోర్సెస్ (ఎఫ్ఎఎన్‌బి) అటవీ పునరుద్ధరణ ప్రణాళికను ప్రారంభించింది. ఈ ప్రణాళికను అమలు చేసే మండలాలు బ్రెజిల్ మరియు కొలంబియా సరిహద్దుకు సమీపంలో ఉన్న అమెజానాస్, బొలీవర్ రాష్ట్రాల్లో ఉన్నాయని ఎఫ్ఎఎన్‌బి పేర్కొంది. రక్షిత ప్రాంతాల్లోకి ప్రవేశించిన అక్రమ మైనింగ్ వలన కలిగే నష్టాలను తిరిగి పొందేందుకు మేము కనైమా నేషనల్ పార్క్‌లో అటవీ నిర్మూలన ప్రచారాన్నిప్రారంభించామని ఎఫ్ఎఎన్‌బి జనరల్ డొమింగో హెర్నాండేజ్ అన్నారు. పర్యావరణానికి నష్టం కలిగించే అక్రమ మైనింగ్‌ను తిప్పికొట్టేందుకు చేపట్టే ప్రయత్నాలన్నింటినీ ఏకం చేయాలని, అవగాహన పెంచుకోవాలని అన్నారు. కనైమా మరియు యపకానా నేషనల్ పార్క్స్ రక్షిత ప్రాంతాలని, చట్టపరమైన ప్రాదేశిక క్రమాన్ని ఉల్లంఘించే ఏదైనా నిర్మాణాన్ని ఎఫ్ఎఎన్‌బి కూల్చివేస్తుందని హెర్నాండేజ్ హెచ్చరించారు. వెనిజులా దక్షిణ సరిహద్దులో, అక్రమ మైనింగ్‌తో సుమారు 1,531 హెక్టార్లలో అటవీ నిర్మూలన జరిగిందని, వీరు సరిహద్దుల్లో అక్రమంగా వ్యాపారాలను నిర్వహిస్తున్నారు.

వివాదాల నడుమే బాధ్యతల్లోకి..

- హైకోర్టు న్యాయమూర్తిగా విక్టోరియా గౌరి ప్రమాణం

చెన్నై : మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా ఎల్ విక్టోరియా గౌరీ మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. మైనారిటీలకు వ్యతిరేకంగా ఆమె గతంలో విద్వేష ప్రసంగాలు చేశారనే కారణంతో ఆమె పదోన్నతిని వ్యతిరేకిస్తూ పిటిషన్ దాఖలైంది. దానిపై సుప్రీం కోర్టు అత్యవసర విచారణ జరుగుతుండగానే, మరోపక్క మద్రాసు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ టి.రాజా ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా, విక్టోరియా గౌరీని హైకోర్టు న్యాయమూర్తిగా నియమించడంపై వివాదం నెలకొన్నప్పటికీ, ప్రమాణ స్వీకారానికి తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి అనుమతి నివ్వడంతో హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ రాజా ప్రమాణ స్వీకారం చేయించారు. బిజెపి మహిళా మోర్చాలో కీలక బాధ్యతల్లో ఉంటూ మైనార్టీలపై విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసినట్లు గౌరీ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

జోక్యానికి సుప్రీం నిరాకరణ

ఒకపక్క సుప్రీంకోర్టు విచారణ జరుగుతుండగానే దాదాపు అదే సమయంలో గౌరీ ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ, ఆమె నియామకాన్ని సవాలు చేస్తున్న పిటిషన్లను విచారించడానికి సుప్రీం మంగళవారం తిరస్కరించింది. సుప్రీంలో విచారణ 10.25కి ప్రారంభం కాగా, 10.35కి ప్రమాణ స్వీకారం జరిగింది. తొలుత ఉదయం 9.15గంటలకు విచారణ నిమిత్తం ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ వున్న కోర్టు రూమ్‌కు రావాల్సిందిగా న్యాయవాదులను పిలిచారు. కానీ దాదాపు అరగంట పాటు వేచి వున్న తర్వాత, ఏడవ కోర్టుకు వెళ్ళాల్సిందిగా సీనియర్ న్యాయవాదులు రాజు రామచంద్రన్, ఆనంద్ గ్రోవర్‌లను కోరారు. అక్కడ 25నిముషాల పాటు విచారణ జరిగి, ముగిసే సమయానికి ఇక్కడ గౌరీ ప్రమాణ స్వీకారం కూడా ముగిసింది. జనవరి 17న చేసిన సిఫార్సులను పున:పరిశీలించుకోవాల్సిందిగా తాము సుప్రీం కోర్టు కొలీజియంకు ఆదేశాలు ఇవ్వలేమని సుప్రీం బెంచ్ పేర్కొంది. కాగా, గౌరీ సోషల్ మీడియా పోస్టులు, ట్వీట్‌ల గురించి కొలీజియానికి పూర్తి సమాచారం ఇవ్వలేదని సీనియర్ న్యాయవాది రాజు రామచంద్రన్ వ్యాఖ్యానించారు. గౌరీ ట్వీట్లు చూస్తే ఆమె వైఖరి లేదా వ్యవహార శైలి రాజ్యాంగానికి అనుగుణంగా లేదని తెలుస్తోందని అన్నారు. రాజకీయ నేపథ్యాలు జ్యుడీషియల్ కార్యాచరణను మరింత పరిపుష్టం చేస్తాయన్నారు. దాన్ని తాము స్వాగతిస్తామన్నారు. కానీ ఇక్కడ జరిగింది విద్వేష ప్రసంగమని అన్నారు. రాజ్యాంగ ఆదేశిక సూత్రాల ప్రకారం ప్రమాణ స్వీకారానికి అనర్హులని రామచంద్రన్ పేర్కొన్నారు. అయితే, రాజకీయ నేపథ్యాలు కలిగిన న్యాయమూర్తులు హైకోర్టుల్లో, సుప్రీం కోర్టుల్లో వుండొచ్చని జస్టిస్ ఖన్నా వ్యాఖ్యానించారు. వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాలను నియామకాన్ని వ్యతిరేకించడానికి కారణంగా తీసుకోలేమని జస్టిస్ గవాయ్ కూడా వ్యాఖ్యానించారు. బెంచ్‌కు రావడానికి ముందు రాజకీయ నేపథ్యం వుందని, కానీ 20ఏళ్ల న్యాయమూర్తిగా వున్నానని చెప్పారు. బెంచ్‌లో తాను నిర్వర్తించాల్సిన విధుల్లో తన రాజకీయ అభిప్రాయాలు జోక్యం చేసుకోరాదని అన్నారు.

యువతకు, మహిళలకు క్యూబా పట్టం

- నామినేటెడ్ ఎంపీలుగా ప్రాధాన్యత

హవానా : క్యూబన్ పార్లమెంట్‌కు 168 మున్సిపల్ అసెంబ్లీలు 470 మంది అభ్యర్థులను నామినేట్ చేయడాన్ని చట్టబద్ధమైన, ప్రజాస్వామిక ప్రక్రియగా క్యూబా జాతీయ నామినేషన్స్ కమిషన్ (సిసిఎన్) అధ్యక్షురాలు కాన్సులో బెజా మార్టిన్ అభివర్ణించారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారు. రాజధానిలో జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఆమె, మార్చి 26న జరగనున్న జాతీయ ఎన్నికలకు ఈ ప్రజా అభ్యర్థులను తమ కమిషన్ ప్రతినిధులు ఆమోదించారని తెలిపారు. వీరిలో 20 శాతం మంది అభ్యర్థులు 35 ఏళ్ళ లోపు వారని, మహిళలు 55.3 శాతం మంది వున్నారని, వీరిలో యూనివర్శిటీ విద్యనభ్యసించిన వారు 45.5 శాతం మందని తెలిపారు. ఈ అభ్యర్థుల్లో 45.5 శాతం మంది నల్లజాతీయులని చెప్పారు. మొత్తంగా పార్లమెంట్ బహుళత్వం నిండి వుంటుందని చెప్పారు. ప్రత్యక్ష, రహస్య ఓటు ద్వారా ఐదేళ్ళ కాలానికి పార్లమెంట్‌కు డిప్యూటీలను ప్రజలు ఎన్నుకుంటారని ఆమె తెలిపారు. ఈ నెల 6 నుండి మార్చి 24 వరకు అభ్యర్థులు తాము నామినేట్ అయిన ప్రాంతాల్లో సభలు, సమావేశాలు నిర్వహిస్తారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
आन्ध्रा Andhra | कार्पोरेशन Corporation

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఋణ వసూలు శాఖ (79170), 4వ అంతస్థు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. ఇ-మెయిల్ : arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) తో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా ''ఋణగ్రహీత(లు) / హామీదారు(లు)''లకు మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజానీకానికి నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనం తీసుకొనబడి వాటిని **"ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే"** పద్ధతిలో వెబ్‌సైట్ **www.mstcecommerce.com** ద్వారా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఋణ వసూలు శాఖ, విజయవాడ,** సెక్యూర్డ్ క్రెడిటార్ కి (ప్రస్తుతం ఈ దిగువ తెలిపిన ఖాతా ఋణ వసూలు శాఖ, విజయవాడ వారికి బదిలీ చేయబడినది) చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు **తేది.10-03-2023** న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర దిగువ తెలుపబడినవి.

1) <u>ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా :</u> **1) మెస్సర్స్ బాలాజీ కాటన్ ఆగ్రోస్, ప్రొప్రయిటర్ : శ్రీ బండ్ల వెంకటేశ్వర రావు,** ఫ్లాటు నెం.504, పల్లవి హైట్స్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు. **2) శ్రీమతి ఆలపాటి లక్ష్మి సంయుక్త, భర్త : రవికుమార్,** డి.నెం.2-1-64, రామాలయం దగ్గర, స్తబాలగరువు, గుంటూరు-522006. **3) శ్రీమతి బండ్ల రాధిక, భర్త : శ్రీ బండ్ల వెంకటేశ్వర రావు,** ఫ్లాటు నెం.504, పల్లవి హైట్స్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **4) శ్రీమతి గోపాలకృష్ణ ఆలపాటి, తండ్రి : నాగేశ్వర రావు,** డి.నెం.2-1-64, రామాలయం దగ్గర, స్తంబాలగరువు, గుంటూరు-522006. **5) శ్రీ మంచికలపూడి శ్రీనివాస రావు, తండ్రి : నరసింహరావు,** ఫ్లాటు నెం.9, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, 5వ లేన్, రాజేంద్రనగర్, గుంటూరు. **6) మెస్సర్స్ శ్రీ రవిచంద్ర టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ ఆలపాటి గోపాలకృష్ణ,** ఫ్లాటు నెం.2, గ్రౌండ్ ఫ్లోర్, సాయి ప్రకాష్ అపార్ట్‌మెంట్స్, గ్రౌండ్ ఫ్లోర్, 1వ లేన్ విద్యానగర్, గుంటూరు-522007. **7) శ్రీ రవికుమార్ ఆలపాటి, తండ్రి : నాగేశ్వర రావు,** డి.నెం.2-1-64, రామాలయం దగ్గర, స్తంబాలగరువు, గుంటూరు-522006. **8) శ్రీమతి రజిని మంచికలపూడి, భర్త : శ్రీనివాస రావు,** ఫ్లాటు నెం.9, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, 5వ లేన్, రాజేంద్రనగర్, గుంటూరు.

<u>బకాయి మొత్తం :</u> **తేది.30.09.2022 నాటికి రూ.18,44,76,097.50 పై. (అక్షరాల పద్దెనిమిది కోట్ల నలభై నాలుగు లక్షల డెబ్భై ఆరు వేల తొంభై ఏడు రూపాయల యాభై పైసలు మాత్రమే)** + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.

<u>స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు :</u> **1)** గుంటూరు, స్తంబాలగరువు నుండి తురకపాలెం రోడ్డు, చైతన్య కాలేజ్ హాస్టల్ బిల్డింగ్ దగ్గర, పెదపలకలూరు, డి.నెం.371/సి మరియు 367/బి3 ల వద్ద ఎ.1.79 సెంట్లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ భూమి శ్రీమతి ఆలపాటి లక్ష్మి సంయుక్త, భర్త : రవికుమార్ గారికి డాక్యుమెంట్ నెం.1470/2003, తేది.31-03-2003 ప్రకారం చెందిన ఆస్థి. స్థలము యొక్క విస్తీర్ణం ఎ.1.79 సెంట్లు, ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : 60 అడుగులు వెడల్పు గవర్నమెంటు డొంక, **దక్షిణం** : ఆలపాటి మోహిని దేవి గారికి చెందిన ఆస్థి, **పడమర** : మన్నవ భారతమ్మ గారికి చెందిన ఆస్థి. **ఉత్తరం** : ఆక్రమణ క్రింద ఉన్న పాత రైల్వేలైన్. **లాటిట్యూడ్ & లాంగిట్యూడ్ - 16.319866, 80.401892**

రిజర్వు ధర : రూ.9,87,86,000/- ధరావత్తు : రూ.98,78,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

2) గుంటూరు, పేరేచర్ల గ్రామ పంచాయితీ, పేరేచర్ల గ్రామం, కొమ్మలపాటి శ్రీధర్ వెంచర్, అభినందన ప్లాట్లు ప్రక్కన డి.నెం.642 ఎఫ్/, 653 వద్ద ఎ.6.19 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ భూమి శ్రీ ఆలపాటి గోపాలకృష్ణ & శ్రీ ఆలపాటి రవికుమార్ గార్లకి డాక్యుమెంట్ నెం.65/2002, తేది.12-09-2002 (విల్లు) ప్రకారం చెందిన ఆస్థి. స్థలము యొక్క విస్తీర్ణం ఎ.6.19 సెంట్లు, డి.నెం.642/ఎఫ్ ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : సుంకర నరసింహం & ఇతరుల ఆస్థి, **దక్షిణం** : పోరంబోక, **పడమర** : కనిగుల్పుల జోషి చంద్రనాథ్ & ఇతరుల ఆస్థి. **ఉత్తరం** : గోగినేని లక్ష్మీకాంతమ్మ గారి ఆస్థి.

రిజర్వు ధర : రూ.2,56,79,000/- ధరావత్తు : రూ.25,67,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

2) <u>ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా :</u> **1) మెస్సర్స్ శ్రీ బాలాజీ రా అండ్ పారాబాయిల్డ్ రైస్‌మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తాటికొండ విశ్వనాథం, డైరెక్టర్లు - శ్రీమతి టి.సావిత్రి,** డోర్ నెం.29-2-12, రామమందిరం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-520002. **2) శ్రీ తాటికొండ విశ్వనాథం, తండ్రి : టి.లక్ష్మీకాంతం,** డోర్ నెం.29-2-12, రామమందిరం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-520002. **3) శ్రీమతి తాటికొండ సావిత్రి, భర్త : తాటికొండ విశ్వనాథం,** డోర్ నెం.29-2-12, రామమందిరం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-520002. **4) శ్రీమతి అత్తులూరి వెంకటలక్ష్మి గిరిజ, భర్త : డా.ఎ.రవికుమార్,** డోర్ నెం.29-1-23 & 30, శేషాద్రి స్ట్రీట్ కార్నర్ మరియు మల్లాది వారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

<u>బకాయి మొత్తం :</u> **తేది.31.05.2018 నాటికి రూ.13,88,66,205.30 పై. (అక్షరాల పదమూడు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల అరవై ఆరు వేల రెండు వందల ఐదు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)** + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.

<u>స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు :</u> **ఆస్థి-1)** కృష్ణా జిల్లా, విజయవాడ-520002, గవర్నరుపేట, శేషాద్రి స్ట్రీట్ మరియు మల్లాది వారి వీధి కార్నర్, యన్‌టియస్ నెం.367, మున్సిపల్ వార్డు నెం.29, ప్రస్తుత మున్సిపల్ వార్డు నెం.24, రెవెన్యూ వార్డు నెం.9, బ్లాకు నెం.9, డోర్ నెం.29-1-23 మరియు 29-1-30 ల వద్ద 776.19 చ.గ.లు విస్తీర్ణంలో క్రింద, మొదటి, రెండవ అంతస్థులు మరియు మూడవ అంతస్థులతో గల కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ భవనము శ్రీమతి అత్తలూరి వెంకటలక్ష్మి గిరిజ, భర్త : డా.అత్తలూరి రవికుమార్ గారికి చెందిన యావత్తు ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : కొంకిపూడి జాలమ్మ & బత్తిన సరస్వతమ్మ గార్ల ఆస్థి, **పడమర** : శేషాద్రి శాస్త్రి వీధి మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం** : మల్లాది వారి వీధి మున్సిపల్ రోడ్డు, **దక్షిణం** : బత్తుల మురళీకృష్ణ గారి ఆస్థి.

రిజర్వు ధర : రూ.12,40,83,000/- ధరావత్తు : రూ.1,24,08,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఆస్థి-2) విజయవాడ, రమణయ్య కూల్‌డ్రింక్ షాపు సెంటర్, పూలభావి వీధి, సెకండ్ రోడ్డు, యన్‌టియస్ నెం.182, రెవెన్యూ వార్డు నెం.3, బ్లాకు నెం.3, డోర్ నెం.11-20-15 వద్ద 91.66 చ.గ.లు విస్తీర్ణంలో గల క్రింద అంతస్థు ప్లస్ రెండు అంతస్థులతో గల కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ భవనము తాటికొండ విశ్వనాధం గారికి చెందిన ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : వెల్లంపల్లి రోశయ్య గారి కుంటుంబం ఆస్థి, **పడమర** : మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం** : బొమ్మిశెట్టి దుర్గాంబ గారి ఆస్థి, **దక్షిణం** : కప్పగంతుల వర్ధనమ్మ గారి ఆస్థి.

రిజర్వు ధర : రూ.1,11,66,000/- ధరావత్తు : రూ.11,16,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఆస్థి-3) కృష్ణా జిల్లా, విజయవాడ-10, కెనాల్ రోడ్డు, యన్‌టియస్ నెం.318, రెవెన్యూ వార్డు నెం.6, బ్లాకు నెం.3, పాత డోర్ నెం.11-62-40, 40/2, ప్రస్తుత డోర్ నెం.11-62-95 వద్ద 62 చ.గ.లు విస్తీర్ణంలో గల క్రింద అంతస్థు ప్లస్ రెండు అంతస్థులతో గల కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ భవనము తాటికొండ సావిత్రి గారికి చెందిన ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : యు.మంగతాయారమ్మ & ఇతరుల ఆస్థి, **పడమర** : కనకదుర్గారావు ఆరి ఆస్థి, **ఉత్తరం** : అమ్మకందారుని ఆస్థి, **దక్షిణం** : హైదరాబాద్ రోడ్డు.

రిజర్వు ధర : రూ.1,16,43,000/- ధరావత్తు : రూ.11,64,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

3) <u>ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు):</u> **1) మెస్సర్స్ లైనర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేటెడ్), హామీదారులు - 1) శ్రీ యస్.గణేష్, తండ్రి : యస్.సుబ్రమణియం,** 40-15/2-11, బృందావనం కాలనీ, లబ్బీపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010. **హామీదారు - 2) శ్రీ యస్.యస్.మణి, తండ్రి : ఎల్.ఎ.శ్రీనివాసన్,** నెం.9, లాయిడ్స్ లేన్, రాయపేట, చెన్నయ్, తమిళనాడు-600014.

<u>బకాయి మొత్తం :</u> **తేది.30.09.2022 నాటికి రూ.10,89,53,502.30 పై. (అక్షరాల పది కోట్ల ఎనభై తొమ్మిది లక్షల యాభై మూడు వేల ఐదు వందల రెండు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)** + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.

<u>స్థిరాస్తి వివరములు :</u> విజయవాడ, జవహర్‌నగర్, 7వ క్రాస్ రోడ్డు దగ్గర, వైయస్ఆర్ తాడిగప, పెనమలూరు మండలం, కానూరు (గ్రామం), సనత్‌నగర్, యూ.సి.టి.యస్ సెంటర్ దగ్గర, ఆర్.యస్.నెం.205/1ఎ3, డి.నెం.5-125 వద్ద ఎ.0.77 సెంట్లు విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్‌జి+1 అంతస్థులు మరియు ఏసి షీట్ రూఫ్ షెడ్లు ఇండస్ట్రీయల్ శ్రీ యస్.గణేష్ గారి పేరున గల యావత్తు ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : పంట కాలువ (ప్రస్తుత కెనాల్ గట్టు రోడ్డు), **దక్షిణం** : లైనర్స్ ఇండియా లిమిటెడ్ వారి ఆస్థి, **పడమర** : అమ్మకందారుని ఆస్థి, **ఉత్తరం** : రవీంద్ర సాల్వెంట్స్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆస్థి.

రిజర్వు ధర : రూ.6,65,36,000/- ధరావత్తు : రూ.66,53,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

4) <u>ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు):</u> **1) ఎన్‌ఎమ్ ఆగ్రో,** డి.నెం.40-9-101/3, బెంజ్ సర్కిల్ దగ్గర, సాయి నగర్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520010. **2) నాదెండ్ల హరి రామ కృష్ణ, తండ్రి : బాబు రావు,** నివాస డోర్ నెం.5-50-63, 6/14 లేన్, సితార అపార్ట్‌మెంట్ ఎదురుగా, బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. **3) మందలనేని పవన్ కుమార్, తండ్రి : ఎమ్ నాగేశ్వర రావు,** నివాస డోర్ నెం.26-41-103, అగ్రహారం 4వ లేన్ వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. **4) శ్రీ మందలనేని జగదీష్ కుమార్, తండ్రి : మందలనేని నాగేశ్వర రావు,** డోర్ నెం.26-41-103, అగ్రహారం 4వ లేన్ వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. **5) కుమారి మందలనేని నాగ లీల, తండ్రి : మందలనేని నాగేశ్వర రావు,** డోర్ నెం.26-41-103, అగ్రహారం 4వ లేన్ వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. **6)శ్రీమతి మందలనేని ఝాన్సీ లక్ష్మి, భర్త : నాగేశ్వరరావు,** డోర్ నెం.26-41-103, అగ్రహారం 4వ లేన్ వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004.

<u>బకాయి మొత్తం :</u> **తేది.30.09.2022 నాటికి రూ.3,92,09,175.75 పై. (అక్షరాల మూడు కోట్ల తొంభై రెండు లక్షల తొమ్మిది వేల నూట డెబ్భై ఐదు రూపాయల డెబ్భై ఐదు పైసలు మాత్రమే)** + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.

<u>స్థిరాస్తి వివరములు :</u> **1) (అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.7492/1998, తేది.25-09-1998) :** ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపాలిటీ, కనకరగుంట మెయిన్ రోడ్డు, కలెక్టరేట్ దగ్గర, భారత్ పెట్రోల్ బంక్ ప్రక్కన, పాత సర్వే నెం.89/ఇ, టి.యస్.నెం.68, 68/1, పాత వార్డు నెం.17, క్రొత్త వార్డు నెం.32, డోర్ నెం.లు 28/1/78, 28-9-78ఎ, క్రొత్త డోర్ నెం.99-200 వద్ద 194.00 చ.గ.లు యొక్క 232.00 చ.గ.లు విస్తీర్ణం అర్బన్ రెసిడెన్షియల్ మరియు కమర్షియల్ భూమి అందలి ఆర్‌సిసి రూఫ్ షెడ్డు తో సహా శ్రీ మందలనేని పవన్‌కుమార్ (పార్టనర్), శ్రీ శ్రీ మందలనేని జగదీష్ కుమార్ (పార్టన్ యొక్క సోదరుడు), శ్రీ మందలనేని నాగ లీల (సోదరి), శ్రీమతి మందలనేని ఝాన్సీలక్ష్మి (పార్టనర్ యొక్క తల్లి) గార్ల పేరున ఉమ్మడిగా గల యావత్తు ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : పెట్రోల్ బంక్, **పడమర** : స్కై లైన్ అపార్ట్‌మెంట్, **ఉత్తరం** : ఐటమ్ నెం.2 ఆస్థి, **దక్షిణం** : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు.

2) (అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.7497/1998, తేది.25-09-1998) : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, గుంటూరు మున్సిపల్ పాత వార్డు నెం.17, క్రొత్త వార్డు నెం.32, బ్లాకు నెం.4, టి.యస్.నెం.68, ఎండోర్స్‌మెంట్ ప్రకారం టి.యస్.ఎ.నెం.163600/2018-19/జి3, ఎఫ్ఎల్ఆర్ నెం.244/2019/టియస్ఐ టి.యస్.నెం.68/1, పాత డి.నెం.89/ఇ, అసెస్‌మెంట్ నెం.40994, డి.నెం.28-1-78 లోని 235.0 చ.గ.లు లేదా 196.48 చ.మీ.లు విస్తీర్ణం అందలి ఏసిసి షెడ్డు యావత్తు ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : కల్వగుంట అన్నపూర్ణమ్మన్ మొదలగు వారి ఆస్థి, **పడమర** : రాఘవయ్య గారి ప్రహరీగోడ, **ఉత్తరం** : అమ్మకందారుల మిగిలిన ఆస్థి, **దక్షిణం** : మందలనేని నాగేశ్వర రావు గారి ఆస్థి.

3) (అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.1262/1999, తేది.04-03-1999) : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, గుంటూరు మున్సిపల్ పాత వార్డు నెం.17, క్రొత్త వార్డు నెం.32, బ్లాకు నెం.4, టి.యస్.నెం.68, ఎండోర్స్‌మెంట్ ప్రకారం టి.యస్.ఎ.నెం.163600/2018-19/జి3, ఎఫ్ఎల్ఆర్ నెం. 244/2019/టియస్ఐ టి.యస్.నెం.68/1, పాత డి.నెం.89/ఇ, అసెస్‌మెంట్ నెం.40994, డి.నెం.28-1-79 లోని 235.0 చ.గ.లు లేదా 196.48 చ.మీ.లు విస్తీర్ణం అందలి ఏసిసి షెడ్డు యావత్తు ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : కల్వగుంట అన్నపూర్ణమ్మ మొదలగు వారి ఆస్థి, **పడమర** : గోపాలోని రాఘవయ్య మరియు అతని ఆస్థికి మధ్య ఉమ్మడి గోడ, **ఉత్తరం** : పవన్‌కుమార్ గారి ఆస్థి, **దక్షిణం** : మల్లెల కోటేశ్వరమ్మ గారి ఆస్థి.

4) (అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.1263/1999, తేది.04-03-1999) : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, గుంటూరు మున్సిపల్ పాత వార్డు నెం.17, క్రొత్త వార్డు నెం.32, బ్లాకు నెం.4, టి.యస్.నెం.68, ఎండోర్స్‌మెంట్ ప్రకారం టి.యస్.ఎ.నెం.163600/2018-19/జి3, ఎఫ్ఎల్ఆర్ నెం. 244/2019/టియస్ఐ టి.యస్.నెం.68/1, పాత డి.నెం.89/ఇ, అసెస్‌మెంట్ నెం.40994, డి.నెం.28-1-79 లోని 235.0 చ.గ.లు లేదా 196.48 చ.మీ.లు విస్తీర్ణం అందలి ఏసిసి షెడ్డు యావత్తు ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : కల్వగుంట అన్నపూర్ణమ్మ మొదలగు వారి ఆస్థి, **పడమర** : గోపాలోని రాఘయ్య మరియు అతని ఆస్థికి మధ్య ఉమ్మడి గోడ, **ఉత్తరం** : మున్సిపల్ గల్లీ వరకు ఈ ఆస్థి యొక్క ప్రహరీ గోడ, **దక్షిణం** : జగదీష్ కుమార్ గారి ఆస్థి.

పై నాలుగు ఐటమ్‌లు మొత్తం విస్తీర్ణం ఒక్కొక్కరికి విడి విడిగా కేటాయించబడి, ఒకదానితరువాత ఒకటి అన్నీ కలిపి ఏకైక ప్లాటుగా ఏర్పడి 1030 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము అందలి ఏసిసి షెడ్డు.

రిజర్వు ధర : రూ.7,06,21,000/- ధరావత్తు : రూ.70,62,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

5) <u>ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు):</u> **1) షైలా ప్లాస్టిక్, ప్రొప్రైటర్ : షేక్ రషీద్,** డి.నెం.54-8-1961 (కొత్త), పాత డోర్ నెం.15-14-29, 4వ లేన్, ఆర్‌టిసి కాలనీ, పాత గుంటూరు-522001. **2) షేక్ మహబున్నీసా,** డోర్ నెం.15-14-29, 4వ లేన్, ఆర్‌టిసి కాలనీ, పాత గుంటూరు-522001. **3) షేక్ రెహమాన్ బాబు, తండ్రి : రషీద్,** డోర్ నెం.54-8-1961(కొత్త), పాత డోర్ నెం.15-14-29, 4వ లేన్, ఆర్‌టిసి కాలనీ, పాత గుంటూరు-522001.

<u>బకాయి మొత్తం :</u> **తేది.30.09.2022 నాటికి రూ.56,47,279.77 పై. (అక్షరాల యాభై ఆరు లక్షల నలభై ఏడు వేల రెండు వందల డెబ్భై తొమ్మిది రూపాయల డెబ్భై ఏడు పైసలు మాత్రమే)** + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.

<u>స్థిరాస్తి వివరములు :</u> గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, గడిపాడు గ్రామ పంచాయితీ, అగర్తవరప్పాడు, ఇన్నర్ రింగ్ రోడ్డు, రహమత్‌నగర్, ప్లాటు నెం.147, డోర్ నెం.121, 122/ ఎ & 128 వద్ద 266.6/9 చ.గ.లు విస్తీర్ణం షేక్ మహబున్నీసా, తండ్రి : షేక్ మస్తాన్ గారికి చెందిన యావత్తు ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : 33 అడుగులు వెడల్పు రోడ్డు, **పడమర** : ప్లాటు నెం.148, **ఉత్తరం** : 40 అడుగులు వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాటు నెం.146.

రిజర్వు ధర : రూ.39,99,000/- ధరావత్తు : రూ.3,99,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

6) <u>ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు):</u> **1) మెస్సర్స్ వీరాంజనేయ కాటన్ ట్రేడర్స్, శ్రీమతి సుభాషిణి రేగుల (ప్రొప్రైటర్),** డి.నెం.20-18-197, 10వ లేన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు, గుంటూరు-522003. **2)శ్రీ రేగుల నాగేశ్వర రావు,** డి.నెం.20-18-197, 10వ లేన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు, గుంటూరు-522003. **3) శ్రీమతి నాగేంద్రం,** డి.నెం.20-18-197, 7వ లేన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు, గుంటూరు-522003. **4) శ్రీమతి తిరుపతమ్మ,** డి.నెం.20-18-424, 11వ లేన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు, గుంటూరు-522003. **5) శ్రీ గుడా బ్రహ్మయ్య** డి.నెం.20-18-424, 11వ లేన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు, గుంటూరు-522003. **6) శ్రీ రేగుల తిరుపతయ్య,** డి.నెం.20-18-197, 10వ లేన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు, గుంటూరు-522003. **7) శ్రీ చేరెడ్డి రవికుమార్,** డి.నెం.20-18-189, 10వ లేన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు, గుంటూరు-522003.

<u>బకాయి మొత్తం :</u> **తేది.30.09.2022 నాటికి రూ.3,20,14,184/- (అక్షరాల మూడు కోట్ల ఇరవై లక్షల పధ్నాలుగు వేల నూట ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే)** + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.

<u>స్థిరాస్తి వివరములు :</u> **1)** గుంటూరు, ఎటుకూరు రోడ్డు, రామాలయం గుడి దగ్గర, బృందావనం ఎన్‌క్లేవ్, లావెండర్ సౌత్ బ్లాక్, డి.నెం.19-8-48, మూడవ అంతస్థు, రెసిడెన్షియల్ 2 బిహెచ్‌కె ఫ్లాటు నెం.304 శ్రీమతి రేగుల తిరుపతమ్మ గారి పేరున గల యావత్తు ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : మున్సిపల్ కార్పోరేషన్ డ్రైయిన్, **పడమర** : మునిసిపల్ కార్పోరేషన్ రోడ్డు, **ఉత్తరం** : మున్సిపల్ కార్పోరేషన్ డ్రైయిన్, **దక్షిణం** : బియస్‌యస్‌యల్ మరియు ఇతరులకు చెందిన స్థలము. **లాటిట్యూడ్ అండ్ లాంగిట్యూడ్ - 16.283609, 80.444522.**

రిజర్వు ధర : రూ.27,39,000/- ధరావత్తు : రూ.2,73,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

2) గుంటూరు, ఆర్.అగ్రహారం, పట్టా నెం.1053, బ్లాకు నెం.9&10, ప్లాటు నెం.26, డి.నెం.79 వద్ద 200 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలము శ్రీ గూడే బ్రహ్మయ్య గారి పేరున గల యావత్తు ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : ప్లాటు నెం.17 స్థలము, **పడమర** : 25 అ.లు వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.27 స్థలము, **దక్షిణం** : వై.నాగలక్ష్మి గారి విక్రయించిన ప్లాటు నెం.25 స్థలము.

రిజర్వు ధర : రూ.14,00,000/- ధరావత్తు : రూ.1,40,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

3) గుంటూరు, ఆర్.అగ్రహారం, బొంతపాడు రోడ్డు, కెవిఆర్ ఎస్టేట్ దగ్గర, గుంటూరు డి.నెం.79, సమీప డోర్ నెం.19-13-225, బ్లాకు నెం.9 & 10, ప్లాటు నెం.15 లోని 205 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలము రేగుల తిరుపతయ్య గారి పేరున గల యావత్తు ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : 25 అ.లు వెడల్పు రోడ్డు, **పడమర** : ప్లాటు నెం.28 స్థలము, **ఉత్తరం** : పొకూరి వెంకటేశ్వర్లు గారి చట్టరీత్యా వారసుల భూమి, **దక్షిణం** : చేరెడ్డి కవిత గారికి విక్రయించిన ప్లాటు నెం.15 యొక్క దక్షిణం వైపు భాగం. **లాటిట్యూడ్ అండ్ లాంగిట్యూడ్ - 16.274691, 80.441612**

రిజర్వు ధర : రూ.14,35,000/- ధరావత్తు : రూ.1,43,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

4) గుంటూరు, ఏటుకూరు రోడ్డు సమీపాన, సమీప డోర్ నెం.19-16-243, ఆర్.అగ్రహారం డి.నెం.71/4బి వద్ద 217 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలము శ్రీ సి.హెచ్ రవికుమార్ గారి పేరున గల యావత్తు ఆస్తి నకు <u>హద్దులు :</u> **తూర్పు** : చేరెడ్డి లక్ష్మి గారికి చెందిన స్థలము, **పడమర** : అమ్మకందారుని మిగిలిన స్థలము, **ఉత్తరం** : ఇతరులకు చెందిన స్థలము, **దక్షిణం** : 30 అ.లు వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.15,19,000/- ధరావత్తు : రూ.1,51,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 10.03.2023 ఉ॥ 11.00 గం.నుండి సా॥ 5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)
ధరావత్తు సమర్పణ : ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కొరకు **https://www.ibapi.in, www.mstcecommerce.com** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్‌సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిపిన సమాచారం ప్రకారం స్థిరాస్తుల పై ఎటువంటి ఋణఖాతాలు లేవు, ఆసక్తి గల బిడ్డర్లు **అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ శ్రీ షేక్ మహమ్మద్ రిజ్వాన్ గారిని** వేలం యొక్క వివరాలకు కొరకు సంప్రదించగలరు. **మొబైల్ నెం.9177760229, ఇ-మెయిల్ : arb.vijayawada@unionbankofindia.bank** వద్ద సంప్రదించవచ్చు.

<u>**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు**</u>

ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) రూల్ 9(1) ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 30.01.2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఋణ వసూలు శాఖ, 4వ అంతస్థు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ

అదానీ అక్రమాలపై చర్చంటే భయమెందుకు?

- మోడీ సర్కారుకు రాఘవులు ప్రశ్న
- కులవ్యవస్థకు మనుధర్మం కారణం కాదా?
- మోడీ పాలనలో ఉపాధి హామీ నిర్వీర్యం : విజయరాఘవన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అదానీ పెట్టుబడులు, షేర్ల పతనానికి సంబంధించిన అక్రమాల గురించి ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయనీ, చర్చ చేపట్టాల్సిందేనంటూ రెండురోజులుగా పార్లమెంటును స్తంభింపజేశాయని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు చెప్పారు. కానీ కేంద్రం మొండిగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. చర్చ చేపట్టేందుకు భయమెందుకని కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రజల సొమ్మును అదానీ సంస్థ కాజేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. అదానీపై కుట్ర జరుగుతున్నదనీ, అక్రమాల్లేవంటూ ప్రభుత్వ ప్రతినిధులు చెప్తున్నారని అన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా విదేశీ శక్తులు చేస్తున్న కుట్ర అంటూ ఆర్‌ఎస్‌ఎస్ నాయకులంటున్నారని చెప్పారు. అది కుట్రా, కాదా? అన్నది పార్లమెంటులో చర్చించాలన్నారు. ఆ కుట్రలను ప్రభుత్వమే బట్టబయలు చేయాలనీ, కానీ చర్చించకుండా పార్లమెంటును ఎందుకు నిరోధిస్తున్నదనీ ప్రశ్నించారు. అదానీ వ్యవహారంపై ప్రతిపక్షాలు పట్టుబడుతున్నట్టుగా జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేయాల్సిందేనని కోరారు. న్యాయవ్యవస్థ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో రెండురోజులపాటు జరగనున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో రాఘవులుతోపాటు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ విజయరాఘవన్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పాల్గొన్నారు. ముందుగా రాఘవులు మీడియాతో మాట్లాడుతూ అదానీ కంపెనీల్లో రూ.80 వేల కోట్లు ఎల్‌ఐసి మదుపు చేసిందని, రూ.25 వేల కోట్లు ఎస్‌బిఐ రుణం ఇచ్చిందన్నారు. అవి మునిగిపోయినా, చెల్లించకపోయినా పర్వాలేదంటూ కేంద్రం భావిస్తున్నదని చెప్పారు. ప్రజల సొమ్ముకు గ్యారంటీ ఏంటని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై వెంటనే చర్చించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. చర్చకు, విచారణకు, సమాధానానికి కేంద్రం సిద్ధంగా లేకపోవడం అన్యాయం, అప్రజాస్వామికమని విమర్శించారు. కులవ్యవస్థ, అంటరానితనానికి కారణం పండితులు అంటూ ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. శ్రమ గౌరవాన్ని పెంచాలనీ, అది లేకుండా పోతున్నదంటూ ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. దేశంలో కులవ్యవస్థ మూలంగా శ్రమకు గౌరవం లేదని తామూ అంగీకరిస్తామన్నారు. మోహన్ భగవత్ వ్యాఖ్యలను వక్రీకరించారనీ, కులవ్యవస్థకు కారణం పూజారులు కాదనీ, మేధావులంటూ ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన మరో ప్రతినిధి వ్యాఖ్యానించారనీ వివరించారు. మోహన్ భగవత్, హెడ్గేవార్, గోల్వాల్కర్ వంటి మేధావులు కారణమా?అని ప్రశ్నించారు. కులవ్యవస్థను కాపాడాలని చెప్పే మనుధర్మం రాసిన వారు కారణమా?అని అడిగారు. ఇవన్నీ వదిలేసి కొందరు వ్యక్తులపై నెట్టివేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది కుల వ్యవస్థను కాపాడుకోవాలనే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. దళితులు, ఇతర వెనుకబడిన కులాలను మోసం చేసే ప్రయత్నం ఇందులో ఉందని చెప్పారు. కులవ్యవస్థ పోతేనే శ్రమకు గౌరవం వస్తుందన్నారు. దాన్ని నిర్మూలించకుండా మభ్యపెట్టే మాటలను విరమించుకోవాలని ఆర్‌ఎస్‌ఎస్ నేతలను కోరారు. ఈనెల 16న త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయనీ, అయితే అక్కడ శాంతియుత పరిస్థితుల్లేవని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం కార్యాలయాలు, ఇండ్లు, దుకాణాలు, చేపల చెరువులపై బిజెపి గూండాలు దాడులు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక ఈ దాడులు మరింత ఎక్కువయ్యాయని అన్నారు. స్వేచ్ఛగా ఎన్నికలు జరిపేందుకు ఈసీ చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం : విజయరాఘవన్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ విజయరాఘవన్ విమర్శించారు. ప్రజాస్వామ్యం, లౌకికత్వం పరిరక్షణ కోసం ప్రజాపోరాటాలను నిర్మిస్తామని చెప్పారు. మోడీ పాలనలో సామాన్యుల జీవన స్థితిగతులు దుర్భరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి గతేడాది కంటే నిధులు తగ్గించిందని అన్నారు. ఎక్కువ నిధులు కేటాయించి ఉపాధి హామీని పటిష్టం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంకోవైపు మతతత్వ విధానాలతో ప్రజలను విభజిస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2.90 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. కేటాయింపులు చేస్తున్నా వాటిని పూర్తిస్థాయిలో ఖర్చు చేయకపోవడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, వృత్తిదారులు, పేదల సంక్షేమానికి మరిన్ని నిధులు అవసరమని సూచించారు. అందుకనుగుణంగా బడ్జెట్ తుదిరూపం ఇచ్చేటపుడు మార్చాలని కోరారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ రాస్తామన్నారు. ఎన్నికలప్పుడే పొత్తులపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

బిజెపియేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు చేయకపోవడంపై వామపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రధానంగా ఎల్‌డిఎఫ్ అధికారంలో ఉన్న కేరళకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నాయి. మోడీ సర్కార్ తీరును నిరసిస్తూ పార్లమెంట్ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ ఎంపిలు మంగళవారం నాడు ధర్నా చేపట్టారు. కేరళ పట్ల వివక్షత తగదని సిపిఎం పార్లమెంటరీ పార్టీ నేత ఎలమరం కరీం విమర్శించారు.

అదానీ పై విచారణ చేయాల్సిందే : జాన్ బ్రిట్టాస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ మోసాలపై విచారణ చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ డిమాండ్ చేశారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ 'మోడీ సర్కార్ దృష్టిలో అదానీ.. ఆవు కంటే గొప్ప పవిత్రమైన ఆవు. సత్యదూరమైన కాపాడేందుకు జాతీయత ముసుగు వేసుకున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిండెన్‌బర్గ్ నివేదికపై స్పందించడానికి వచ్చిన అదానీ అధికారి జాతీయ జెండా ముందు మాట్లాడారని, దేశాన్ని ఎలా దోచుకున్నారు అన్నారు. ఇటు దేశం గొప్ప వ్యక్తి ఫ్లెక్సీల పోరుడని, అదానీ బ్లాక్ మనీ డీ కొత్తది కాదని విమర్శించారు. మోడీ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందనడానికి అదానీ ఎపిసోడ్ ఉపసంహరణే నిదర్శనమని పేర్కొన్నారు. కేరళలో ఐదు లోక్‌సభ సీట్లు గెలుచుకోవాలని బిజెపి కోరిక అదానీ అత్యాశ లాంటిదని జాన్ బ్రిట్టాస్ ఎద్దేవా చేశారు. కేరళలో బిజెపిని గెలిపించాలని ప్రకాశ్ జవదేకర్ బయలుదేరారని, కేరళను సోమాలియా అని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆరోపించారని ఇప్పుడు సీట్ల కోసం పరుగులు తీస్తున్నారని ఎద్దేవా చేశారు. కేరళ సంస్కృతిని కూడా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

వన్యప్రాంతాల్లో సఫారీలు వద్దు

- కేంద్రానికి సుప్రీంకోర్టు కమిటీ హితవు

న్యూఢిల్లీ : వన్యప్రాణులుండే అభయారణ్యాలను, పులుల సంరక్షణ ప్రాంతాలను సఫారీలుగా, జంతు ప్రదర్శనశాలలుగా మార్చేందుకు జారీ చేసిన మార్గదర్శకాలను, చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖకు సుప్రీంకోర్టు నియమిత కమిటీ హితవు పలికింది. నిర్దిష్ట ప్రాంతాలను పేర్కొనకుండా వన్యప్రాణి ప్రాంతాలను మొత్తంగా పర్యాటక ప్రాంతంగా సార్వత్రికరిస్తే దానివల్ల మంచి కన్నా చెడే ఎక్కువ జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు కేంద్ర సాధికార కమిటీ (సిఇసి) ఒక నివేదికను గత నెలలోనే అందజేసింది. ఉత్తరాఖండ్‌లోని కార్బెట్ టైగర్ రిజర్వు బఫర్ ఏరియాను సఫారీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కమిటీ సమర్పించింది. టైగర్ రిజర్వు ప్రాంతాలను, రక్షిత ప్రాంతాలను జంతు ప్రదర్శనశాలలుగా, సఫారీలుగా మార్చేందుకు ఇచ్చిన అనుమతులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరింది. వన్య ప్రాణుల సంరక్షణ, సహాయక కార్యక్రమాలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని సూచించింది. కార్బెట్ రిజర్వు ఏరియాలో సఫారీ ఏర్పాటు కోసం 6 వేల వృక్షాలను తొలగించినట్లు ఎఫ్‌ఎస్‌ఐ ఒక నివేదికలో పేర్కొంది. నిర్దిష్ట ప్రాంతాన్ని పేర్కొనకుండా సార్వత్రిక అనుమతులు జారీ చేస్తే వన్య ప్రాంతాల సహజ స్వభావం దెబ్బతింటుందని సుప్రీంకోర్టు కమిటీ పేర్కొంది.

ఏపిలో 5 సోలార్ పార్కులు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

సోలార్ పార్కుల .అభివృద్ధి పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు 4,100 మెగావాట్ల సామర్ధ్యంతో 5 సోలార్ పార్కులు మంజూరు చేసినట్లు కేంద్ర పునరుత్పాదక శక్తి, విద్యుత్ శాఖల మంత్రి ఆర్ కె సింగ్ వెల్లడించారు. రాజ్యసభలో వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ అనంతపురంలో రెండు, కర్నూలు, కడప జిల్లాలో ఒక్కో సోలార్ పార్కు, రామగిరిలో సోలార్ విండ్ హైబ్రీడ్ పార్కుల అభివద్ధికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం కింద రూ.590.80 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అనంతపురంలో 1,400 మెగావాట్ల సోలార్ పార్కు-1కు రూ.244.81 కోట్లు, 500 మెగావాట్ల పార్కు-2కు రూ.91.24 కోట్లు, కడప జిల్లాలోని 1,000 మెగావాట్ల సోలార్ పార్కుకు రూ.54.25 కోట్లు, కర్నూలులో 1,000 మెగావాట్ల పార్కుకు రూ.200.25 కోట్లు చొప్పున ఆర్థిక సహాయాన్ని విడుదల చేసినట్లు తెలిపారు. అనంతపురంలో 1,400 మెగావాట్ల సోలార్ పార్కు-1, కర్నూలులో 1,000 మెగావాట్ల సోలార్ పార్కు స్థాపిత సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయి. కడప జిల్లాలో 1,000 మెగావాట్ల సామర్థ్యానికి గాను 250 మెగావాట్లు, అనంతపురంలోని రెండో సోలార్ పార్కు 500 మెగావాట్ల సామర్థ్యానికిగాను 400 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో నడుస్తున్నట్లు మంత్రి తెలిపారు. రామగిరిలో 200 మెగావాట్ల సామర్థ్యంతో ఆమోదం పొందిన సోలార్ విండ్ హైబ్రిడ్ పార్కును ప్రారంభించాల్సి ఉందని అన్నారు.

సోలార్ పార్కులో ఒక మెగావాట్ విద్యుత్ సామర్థ్యం నెలకొల్పేందుకు సరాసరి 4 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ మేరకు మొత్తం 4100 మెగావాట్ల సామర్థ్యంగల 5 పార్కులకు సుమారు రూ.16,400 కోట్లు వ్యయం అవుతుందని మంత్రి అన్నారు. డిపిఆర్ తయారు చేసేందుకు ఒక్కో సోలార్ పార్కుకు 25 లక్షలు, అదనంగా ఒక్కో మెగావాట్ స్థాపనకు 20 లక్షలు లేదా 30 శాతం నిధులు కేంద్రం చెల్లిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సోలార్ పార్కులు పూర్తి చేసేందుకు ఈ పథకాన్ని 2024 మార్చి వరకు పొడిగించినట్లు మంత్రి పేర్కొన్నారు.

సెస్సులు, సర్‌చార్జీల్లో రాష్ట్రాలకు వాటా లేదు

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

నిర్దిష్ట ప్రయోజనాల కోసం కేంద్రం వసూలు చేసే సెస్సులు, పన్నులపై విధించే సర్‌చార్జీలు ఇతర సుంకాలలో రాష్ట్రాలకు వాటా ఉండబోదని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ స్పష్టం చేశారు. రాజ్యసభలో మంగళవారం వైసిపి ఎంపి వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సెస్సులు, సర్‌చార్జీలు ఇతర సుంకాల పేరిట వసూలు చేసే మొత్తాలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే వినియోగిస్తుందని తెలిపారు.

2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2021-22 ఆర్థిక సంవత్సరం వరకు సెస్సుల రూపంలో కేంద్రం వసూలు చేసిన మొత్తాలను పట్టిక రూపంలో మంత్రి వివరించారు. 2014-15లో సెస్సుల కింద కేంద్రం వసూలు చేసిన మొత్తం రూ.82,914 కోట్లని, అదే 2021-22 ఆర్థిక సంవత్సరానికి సెస్సుల రూపంలో వసూలైన మొత్తం రూ.3,52,728 కోట్లని ఆర్థిక మంత్రి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సులను అనుసరించి కేంద్ర పన్నుల పంపిణీలో ఆంధ్రప్రదేశ్‌కు 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.24,460 కోట్లు, 2021-22లో రూ.35,385 కోట్లు, 2022-23లో సవరించిన అంచనాల మేరకు రూ.38,176 కోట్లు లభించాయని మంత్రి వెల్లడించారు. అలాగే 2023-24 బడ్జెట్ అంచనాల మేరకు కేంద్ర పన్నులలో ఆంధ్రప్రదేశ్ వాటా కింద రూ.41,338 కోట్లు పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు.

సాయుధ బలగాల్లో 83 వేల పోస్టులు ఖాళీ

సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్ వంటి సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ లో జనవరి 1 నాటికి 83,000 కంటే ఎక్కువ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర హోం సహాయ మంత్రి నిత్యానంద రాయ్ తెలిపారు. ఖాళీల కారణంగా ఉన్న సిబ్బందికి ఓవర్‌టైమ్ పనికి దారితీస్తోందని చెప్పడం సరికాదని మంత్రి అన్నారు.

కాశ్మీర్‌లో 115 మంది పౌరులు మృతి

2020 నుంచి జమ్మూ కాశ్మీర్‌లో మొత్తం 115 మంది పౌరులు మరణించారని, 293 మంది గాయపడ్డారని కేంద్ర హోం సహాయ మంత్రి నిత్యానంద రాయ్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.135 మంది భద్రతా సిబ్బంది మరణించారని తెలిపారు.

జిఎస్‌టిలో పెట్రో ఉత్పత్తులు ఎప్పుడు?

పెట్రో ఉత్పత్తులను జిఎస్టిలో చేర్చే ప్రక్రియ కోసం జిఎస్టి కౌన్సిల్ నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆర్టికల్ 297 (ఎ)5 ప్రకారం జిఎస్టి కౌన్సిల్ ఎప్పుడు నిర్ణయం తీసుకుంటే అప్పుడు పెట్రోలియం ఉత్పత్తులను జిఎస్టి పరిధిలోకి తీసుకురావొచ్చని తెలిపారు. జిఎస్టి కౌన్సిల్ లో రాష్ట్రాలు కూడా భాగస్వామిగా ఉన్నాయని అన్నారు.

ప్రపంచంలోనే అత్యంత తెలివైన విద్యార్థిని నటాషా !



వాషింగ్టన్ : ప్రపంచంలోనే అత్యంత తెలివైన విద్యార్థినిగా వరుసగా రెండో ఏడాది ఇండియన్ అమెరికన్ బాలిక నటాషా పెరియనగమ్ ఎంపికైంది. అమెరికాకు చెందిన జాన్స్ హాప్కిన్స్ సెంటర్ ఫర్ టాలెంటెడ్ యూత్ సంస్థ నిర్వహించిన పరీక్షలో నటాషా(13)కు ఈ గౌరవం దక్కింది. 76 దేశాల నుండి 15వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న పరీక్షలో 27శాతం మంది కన్నా తక్కువ మందే అర్హత సాధించగా, వారిలో నటాషా ప్రథమ స్థానంలో నిలిచింది. తమ వయస్సు కన్నా ఎక్కువ స్థాయి తెలివితేటలున్న వారిని ఎంపిక చేయడం ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఐదవ తరగతి విద్యార్థిని అయిన నటాషా 2021లో ఈ పరీక్షలో తెలివైన విద్యార్థుల జాబితాలో చోటు సంపాదించుకుంది. వెర్బల్, క్వాంటిటేటివ్ విభాగాల్లో ఆమె సాధించిన ఫలితాలు 8వ తరగతి విద్యార్థిని ప్రతిభతో సమానంగా వున్నాయి. కాగా, ఈ ఏడాది తెలివైన విద్యార్థుల జాబితాలో తొలి స్థానాన్ని దక్కించుకుంది. చెన్నైకి చెందిన నటాషా తల్లిదండ్రులు చాలా ఏళ్ళ క్రితమే అమెరికాలో స్థిరపడ్డారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

